వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 114 విశాఖపట్నం, 11 ఫిబ్రవరి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మన పిల్లలు ఎక్కడకు వెళ్లినా.. గెలిచే పరిస్థితి ఉండాలి



**తాడేపల్లి:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు పేదలైన తల్లిదండ్రులకు భారం కాకూడదన్న లక్ష్యంతో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న 'వైఎస్సార్ కల్యాణమస్తు', 'వైఎస్సార్ షాదీ తోఫా' పథకాల ఆర్థిక సాయం లబ్ధిదారులకు అందనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్హులైన 4,536 మంది లబ్ధిదారులకు రూ.38.18 కోట్ల ఆర్థిక సాయాన్ని క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. అక్టోబరు- డిసెంబర్ మధ్య పెళ్లిళ్లు చేసుకున్న వారికి దరఖాస్తు చేసుకోవడానికి ఒక నెల పాటు సమయం ఇచ్చాము. ఫిబ్రవరిలో వెరిఫికేషన్ పూర్తిచేసి ఈరోజు నేరుగా వారికి నగదు జమచేస్తున్నాము. సమాజంలో మార్పు తీసుకువచ్చే దిశగా పథకం అమలు చేస్తున్నాము. ప్రతి సంవత్సరంలో ప్రతీ త్రైమాసికానికి సంబంధించి ఇదే పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాము. గొప్ప చదువులతోనే పేదల రాతలు మారుతాయి. ఖర్చుకు వెనుకాడకుండా నిధులు ఖర్చు చేస్తున్నాము. పేదింటి ఆడబిడ్డలను చదువులో ప్రోత్సహించడం, బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. డ్రాపౌట్ రేటు తగ్గించడమే లక్ష్యంగా పథకం అమలు అవుతోంది. ఈ పథకం పొందాలంటే వధూవరులకు 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనసరి. నా చెల్లెమ్మలకు 18 ఏళ్లు, నా తమ్ములకు 21 ఏళుగా నిర్దేశించాము.పెళ్లిళ్ల కోసం కొంతకాలం ఆగొచ్చు కానీ చదువులు ఆగిపోకూడదు. అమ్మాయిలు చదువుల బాట పడితేనే సమాజం బాగుపడుతుంది. పదేళ్ల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయి? అన్న ఆలోచనతో మనం అడుగులు ముందుకేస్తున్నాము. ప్రపంచంలో పోటీ విపరీతంగా ఉంది. మన పిల్లలు ఎక్కడకు వెళ్లినా.. గెలిచే పరిస్థితి ఉండాలి.

లంచాలు, వివక్షతకు తావులేకుండా పథకం అమలు చేస్తున్నాము. సమాజంలో మార్పు తీసుకువచ్చే దిశగా పథకం అమలవుతోందన్నారు. గత ప్రభుత్వం బీసీల కులాంతర వివాహాలకు రూ.50వేలు ప్రకటిస్తే.. మన ప్రభుత్వం రూ.75వేలు అందిస్తోంది. మైనారిటీలకు వాళ్లు రూ.50వేలు ప్రకటిస్తే మనం లక్ష రూపాయలు ఇస్తున్నాము. భవన, ఇతర కార్మికులకు గతంలో రూ.20వేలు అయితే, ఇప్పుడు రూ.40వేలు ఇస్తున్నాము. గతంలో వికలాంగులకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించి వారిని మోసం చేస్తే మన ప్రభుత్వం మాత్రం వారిని ఆదుకుని లక్ష50వేల రూపాయలు అందిస్తోందన్నారు. దేవుడి దయ వల్ల ఇప్పటి వరకు పెళ్లిలు అయిన పిల్లలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఆధ్యాత్మిక తత్వం మనసుకు దశ దిశ నిర్దేశిస్తుంది



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ఆధ్యాత్మిక తత్వం మనసుకు దశ దిశ నిర్దేశిస్తుందని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 95వ వార్షిక జ్ఞాన మహాసభల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారి నందుగల నూతన ఆశ్రమ ప్రాంగణంలో జరిగిన సభలో ఆలీషా భక్తులకు అనుగ్రహ భాషణ చేసారు.

మానవునిలో మంచి చెడులను ప్రేరే పించేది మనసు అని అన్నారు. మనసులో భావాలను బట్టి మనిషి మనుగడ ఉంటుందని ఆలీషా తెలిపారు. మనసుద్వారా మంచి, చెడు గుణ గణాల శక్తి మానవుడిపై ప్రభావం చూపిస్తుందని వెల్లడించారు. మానవుడు రాక్షసత్వం వీడి ఈశ్వరత్వం వైపు పయనించాలంటే ఆధ్యాత్మిక తాత్వాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక తత్వం, తాత్విక జ్ఞానంతో పొందే తాత్విక శక్తితో మనసును మంచి మార్గంవైపు మరల్చుకోవచ్చునని అన్నారు. అరిషడ్వర్గాలను స్థాయిపర చుకుంటే అది సాధ్యమౌతుందని తెలి పారు. పీఠం అందిస్తున్న ధ్యాన, జ్ఞాన, మంత్ర, సాధనలతో కూడిన త్రయి సాధన అవలంబించడం ద్వారా మనసులో ఉద్భవించే చెడు భావనలు నియంత్రించ బడతాయని అన్నారు.

తదుపరి సభకు విచ్చేసిన ముఖ్య అతి థులు వివిధ మతాలకు చెందిన ప్రతిని ధులతో చేతులు కలిపి మత సామర స్యానికి, సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆలీషా పిలుపు నిచ్చారు

అనంతరం పీఠం రూపొందించిన వివిధ కరపత్రాలను, మరియు ఆధ్యాత్మిక గ్రంధాలను అతిధుల సమక్షంలో సభలో ఆవిష్కరించారు.

సభకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన మాజీ హోం శాఖ మంత్రి, ఉపముఖ్య మంత్రి, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, మరియు కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ ఆధ్యాత్మిక తత్వ ప్రబోధం ద్వారా ప్రతివ్యక్తిలోనూ మానవత్వపు విలువలను పెంపొందించడానికి నిరంతరం పాటుపడు పడుతున్న పీఠాన్ని సందర్శించడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా పీఠం అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

అనంతరం మదర్ ఇండియా ఇంటర్నే షనల్ మరియు తూర్పుగోదావరి జిల్లా వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు

పీఠాధిపతి ఉమర్ అలీషాను " విశ్వజ్ఞాన సరస్వతి " అవార్డుతో సత్కరించారు.

సభలో పాల్గొన్న పీఠం ఎన్. ఆర్. ఐ. సభ్యులు పేరూరి విజయరామ సుబ్బా రావు, అడబాల వెంకీ, నూతక్కి భరత్ మరియు పీఠం సభ్యులు అబ్బిరెడ్డి అనూష, బి. హర్షిణి, డాక్టర్ పద్మావతి, ఎ. వి. వి. సత్యనారా యణ, శివరామ కృష్ణ, అమీర్ భాషా, గోనుల రమణలు మాట్లాడుతూ 84 లక్షల జడజన్మల అనంతరం ఉత్కృష్టమైన జన్మను పొందిన మానవుడు జన్మ సార్ధకత కొరకు ముక్తిని పొంది తరించాలంటే ఇంద్రియాలకు అతీతంగా ఉండే తాత్విక విషయాలను గ్రహించాలని అన్నారు. అటువంటి ఆధ్యాత్మిక తాత్విక జ్ఞాన ఔషధాన్ని పొందాలంటే సద్గురువు ను ఆశ్రయించాలని పేర్కొన్నారు. సామా న్యులను సైతం అసామాన్యులను చేసే మహోన్నత పీఠం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని వెల్లడించారు.

ఈ సందర్భంగా జె.ఎన్. టి.యు. కె, వైస్ ఛాన్సలర్ జి. వి. ఆర్. ప్రసాద రాజు, న్యాయమూర్తి చెరుకూరి రఘుపతి వసంత కుమార్, రెవరెండ్ డాక్టర్ విలియమ్స్, పిఠాపురం సీఐ, వై.ఆర్.కె. శ్రీనివాస్, రాజీవ్ గాంధీ లా కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, యోగరత్న జ్యోతుల నాగేశ్వరరావు, తోట రాంజీ, భవానీ పీఠం పీఠాధిపతి శివరామకృష్ణ, పంచాంగ కర్త బాణాల దుర్గా ప్రసాదా చార్యులు,తదితరులు పీఠాధిపతిని దర్శించుకున్నారు.

సభలో నిర్వహించిన సంగీతవిభావరిలో ఎ.ఉమ ఆలపించిన కీర్తనలు సభికులను రంజింపచేసాయి. సభలో పాల్గొనడానికి దేశ, విదేశాలనుండి విచ్చేసిన సభ్యులకు ఆశ్రమం వద్ద ఉచిత (మిగతా 2లో)

## పట్టాలెక్కిన మరో రెండు వందేభారత్ రైళ్లు



**విజయవాడ, (పీఐబీ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న ముంబయి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ నుండి రెండు వందే భారత్ రైళ్ళ కు ప్రారంభ సూచకం గా ఆకుపచ్చటి జెండా ను చూపెట్టారు. ఆ రెండు రైళు ళ్ళ ఏవేవి అంటే, వాటి లో ఒకటి ముంబయి-శోలాపుర్ వందే భారత్ రైలు, రెండోది ముంబయి-సాయినగర్ శిర్డీ వందే భారత్ రైలు. ఆయన ముంబయి లో రహదారి మార్గాల లో వాహన రాకపోకల రద్దీ ని తగ్గించడం కోసం, అలాగే వాహనాల ప్రయాణాన్ని సువ్యవస్థీకృతం చేయడం కోసం ఉద్దేశించినటువంటి రెండు ప్రాజెక్టులు.. సాంతాక్రూర్- చెంబూర్ లింక్ రోడ్డు మరియు కురార్ అండర్ పాస్ ప్రాజెక్టు లను కూడా దేశ ప్రజల కు అంకితం చేశారు.

ప్రధాన మంత్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ లోని 18వ నెంబర్ ప్లాట్ ఫార్మ్ కు చేరుకొని ముంబయి-సాయినగర్ శిర్ డీ వందే భారత్ రైలు ను పరిశీలించారు. రైలు సిబ్బంది తో, అలాగే రైలు పెట్ట లో ఉన్న బాలల తో సైతం ఆయన మాట్లాడారు.

అక్కడ గుమికూడిన జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ రోజు భారతదేశం లో రైల్ వే లకు ఒక విశేషమైనటువంటి రోజు. ప్రత్యేకించి ఒకే రోజు లో రెండు వందే భారత్ రైళ్ళ కు మొట్ట మొదటిసారి గా ప్రారంభ సూచకం గా పచ్చజెండాల ను చూపిన కారణం గా మహారాష్ట్ర లో ఆధునిక సంధానం మొదలైందని పేర్కొన్నారు. ఈ వందే భారత్ రైళ్ళు ముంబయి, పుణే వంటి ఆర్థిక కేంద్రాల ను ధార్మిక కేంద్రాల తో జోడించనున్నాయని, వీటి ద్వారా కళాశాల లకు , కార్యాలయాల కు, వ్యాపార సంబంధి కార్యాల కు, తీర్థ యాత్రల కు, వ్యావసాయిక ప్రయోజనాల కోసం ప్రయాణాలు చేసేవారికి ప్రయోజనం కలుగుతుంది అని ఆయన స్పష్టం చేశారు. శిర్ డీ, నాసిక్, త్రయంబకేశ్వర్, ఇంకా పంచవటి వంటి పవిత్ర స్థలాల కు వెళ్ళేవారు కొత్త వందే భారత్ రైళ్ళ తో సులభం గా ఆయాన ప్రదేశాల కు చేరుకోవచ్చని, ఈ రైళ్ళు తీర్థయాత్రల తో పాటు, పర్యటన కు కూడా అండదండల ను అందిస్తాయన్నారు. "శోలాపుర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు రంగప్రవేశం తో పంఢర్ పుర్, (మిగతా 2లో)

## ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై అధ్యయనం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై అధ్యయనం చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎస్.వి రామ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఏయూను సందర్శించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అయిన రామ్ కుమార్‌ను వర్సిటీ తరఫున వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.అనంతరం పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ అధికారులు, ఆచార్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ఇందర రంగానికి ఉపయుక్తంగా నిలచే పరిశోధనలను తాము పెద్దెత్తున ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా ఐఓసిఎల్‌కు చెందిన ప్రత్యేక రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్ చేపడుతున్న పరిశోధనలు, ఆవిష్కరణలు వివరించారు. త్వరలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రీసెర్చ్ సెంటర్ తదితర అంశాలను వివరించారు. నెట్, గేట్ అర్హత సాధించిన పరిశోధకులకు తమతో కలసి పనిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. అత్యుత్తమ పరిశోధన కేంద్రాలను కలిగి ఉన్న తమ సంస్థలో పనిచేసే అవకాశం కల్పిస్తామన్నారు. బయోమాస్ నుంచి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, పెట్రోకెమికల్స్-పాలిమర్స్,బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ తదితర రంగాలలో కలసి పనిచేయడానికి అవసరం ఉన్న అంశాలను వివరించారు. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు నూతన ఆలోచనలతో వచ్చే తాము నిర్వహించే స్టార్టప్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. స్టార్టప్‌ను పెద్దెత్తున ప్రోత్సహిస్తున్న విధానం వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం అతిపెద్ద జ్ఞాన కేంద్రంగా నిలుస్తుందని, కలసి పనిచేయాలని ఆహ్వానించారు. రానున్న ఆరు నెలల కాలంలో తమకు కనీసం 8 పరిశోధన ప్రాజెక్టులకు దరఖాస్తు చేయాలని సూచించారు.

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నూతన ఆలోచనలో పనిచేయడం, సమస్యలకు నూతన పరిష్కారాలు చూపడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. (మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

## బీచ్ రోడ్డులోని ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరచండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బీచ్ రోడ్ లో ఉన్న ప్రజా మరుగు దొడ్లను మెరుగుపర చాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ పరిధిలోని సిరిపురం జంక్షన్ నుండి ఆర్కే బీచ్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మార్చి నెలలో రెండు ఇంటర్నేషనల్ సదస్సులు జరగనున్నందున దేశ విదేశాల నుండి అతిథులు విచ్చేయుచున్న దృష్ట్యా వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నగర సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, ముఖ్యంగా పారిశుద్ధ్యం, నగర సుందరీకరణ, ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీచ్ రోడ్ లో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరిచి శుభ్రంగా ఉండేటట్లు చూడాలని, ముఖ్యంగా సిరిపురం జంక్షన్ నుంచి వైఎంసిఎ వరకు పచ్చదనాన్ని పెంపొందించడంతోపాటు చెట్లను ట్రిమ్మింగ్ చేయడం, గోడలకు పెయింటింగ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఫుట్ పాత్ లపై ఆక్రమణలు లేకుండా చూడాలని, రోడ్డు పక్కన ఉన్న దుకాణాదారులు వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, కార్య నిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస రావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## గోతులు పూడ్చి ఫ్లై ఓవర్ పై ప్రమాదాలను నివారించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణ రైల్వే స్టేషన్ ఫ్లైఓవర్ వంతెనపై గోతులను పూడ్చి ప్రమాదాలను నివారించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్, గవర శ్రీనివాసరావు తదితరులు ఫ్లైఓవర్ పై ప్రమాదాలకు కారణమైన గోతులను పరిశీలించారు. వై ఆకారంలో ఉన్న ఈ వంతెనపై దీప్తి లాడ్జింగ్ జంక్షన్ నుండి వచ్చే మార్గంలో అలాగే బైపాస్ రోడ్డు నుండి వచ్చే మార్గంలో స్పీడ్ బ్రేకర్ల వద్ద, వంతెన దారిలో పడిన పెద్ద పెద్ద గోతులను పరిశీలించిన వారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ఫ్లైఓవర్ వంతెన పై పెద్దపెద్ద గోతులు పడటం వల్ల ఆయా గోతుల వద్ద తరచు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల ఫ్లైఓవర్ పై జరిగిన ప్రమాదాలలో ఇద్దరు మృత్యువాత పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అయినప్పటికీ సంబంధిత పాలకులు అధికారులు స్పందించలేదన్నారు. ఫ్లై ఓవర్ పై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించాలని కోరారు. ఆయాగోతులను పూడ్చి ప్రయాణికుల ప్రాణాలకు భరోసా కల్పించాలన్నారు. అలాగే ఫ్లైఓవర్ వద్ద బస్సు ఎక్కే ప్రయాణికులకు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ప్రమాదపు సూచికలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు వంతెనపై లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన నిండు ప్రాణాలు బలవుతున్నాయన్నారు. కొందరు వికలాంగులుగా మారుతున్నారన్నారు. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి తగు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు..

శనివారం 11 -02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర ఋతువు
పుష్య మాసం

తిథి : బ. షష్ఠి తె. 05.20
నక్షత్రం : చిత్త రా. 10.29
వర్జ్యం : తె. 04.08 ల 05.46 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

## మహారాజ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మరియు జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్టియుకె ప్రాంగణంలో విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మహారాజ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మరియు జెఎన్టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు జరిగింది. జెఎన్టియుకె నుండి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావులు విచ్చేయగా మహారాజ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఇఓ శ్రీ వై.వి.వి.ఎస్.ఎన్.రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ జెఎన్టియుకె మరియు మహారాజ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మధ్య ఒప్పందం ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు హెల్త్ కేర్ విభాగంలో ఇంటర్న్‌షిప్స్ మరియు శిక్షణ ఇవ్వడానికి వీలు కలుగుతుందన్నారు. హెల్త్ కేర్ సమస్యలకు సంబంధించిన పరిజ్ఞానంలో మహారాజ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విద్యార్థులకు శిక్షణనిచ్చి ఇంటర్న్‌షిప్ సదుపాయం కల్పించడంలో తోడ్పడుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలలో జరుగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.కె.వెంకటరెడ్డి, అకడమిక్ అడ్వయిజర్ ప్రొ.జెవిఆర్.మూర్తి, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె, యుసిఇఎన్ ప్రిన్సిపాల్స్,అకడమిక్ సెనేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతరంగిణి హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా వినుత



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యభవన్ భవనని విద్యార్థినుల హాస్టల్‌గా మార్పు చేసి విద్య తరంగిణి హాస్టల్‌గా మార్పు చేసారు. ఈ హాస్టల్ ఇంచార్జి చీఫ్ వార్డెన్‌గా ఏయూ అప్లయిడ్ మేథమేటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వినూత నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు నుంచి ఉత్తర్వులు స్వీకరించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## వెరైటీ వస్త్రాలతో నేషనల్ సిల్క్ ఎక్స్ పో ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వివిధ రాష్ట్రాలకు చెందిన పట్టు, ఫ్యాన్సీ, జరీ చీరలతో పాటు వివిధ హస్త కళా ఖండాలను ప్రదర్శిస్తూ చేపట్టిన నేషనల్ సిల్క్ ఎక్స్ పో ను గ్రామీణ హస్తకళ సంస్థ కార్యదర్శి జయేష్ కుమార్ గుప్తా, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి కలిసి శుక్రవారం ప్రారంభించారు. బీచ్ రోడ్ లోని నోవాటెల్ హోటల్ లో ఈ ప్రదర్శన ఫిబ్రవరి 10 నుంచి 14వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించేందుకు, హస్తకళ నైపుణ్యానికి తగిన ప్రాధాన్యత నిస్తూ ఈ తరహా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక కళ ఖండాలు చేనేత వస్త్రాలు బీహార్, అస్సాం, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఒడిస్సా, చతిస్గడ్, జమ్ము కాశ్మీర్, ఆంధ్ర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు చెందిన కళాకారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన సందర్శన ఉచితమని, విశాఖను సందర్శించే అనేకమంది పర్యాటకులకు ఆకర్షించే రీతిలో ఈ రకమైన ప్రదర్శన నిర్వహించడం ముదావహం అన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎం సతీష్ కుమార్, వివిధ హస్త కళా సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు జితిన్ కుమార్ త్యాగి, కుమారి మధు, విజయ, కృష్ణవేణి తదితరులు పాల్గొని ప్రదర్శనలో ఉంచిన వివిధ కళారూపాలకు సంబంధించిన సమాచారాన్ని వివరించారు.

## జె ఈ ఈ మెయిన్స్ 2023 లో ప్రతిభ చూపిన ఆకాష్ బైజూస్ విద్యార్థులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ మెయిన్ 2023 మొదటి సెషన్‌లో వైజాగ్‌కు చెందిన ఆకాష్ బైజూస్‌కు చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులు 99 పర్సంటైల్ మించి సాధించారు. ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. ఈ ఏడాది జరగాల్సిన రెండు ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశ పరీక్షల్లో ఇదే మొదటిది. తమ విద్యార్థులు కాకరపర్తి శ్రీరామ శ్రీకర్ 98.49 పర్సంటైల్ మరియు డి మణిదీప్ 99.01 పర్సంటైల్ సాధించారు. విద్యార్థులను అభినందిస్తూ, ఆకాష్ బైజెస్ రీజనల్ డైరెక్టర్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, "విద్యార్థులు వారి ఆదర్శప్రాయమైన ఫీట్ కోసం మేము అభినందిస్తున్నాము. జె ఈ ఈ మెయిన్ 2023 మొదటి సెషన్‌కు దేశవ్యాప్తంగా 8.6 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. టాప్ పర్సంటైల్ స్కోరర్లుగా వారు సాధించిన ఘనత వారి కృషి మరియు అంకితభావాన్ని తెలియజేస్తుంది. అతని భవిష్యత్ ప్రయత్నాలకు మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. " దేశంలోని అనేక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ మరియు ఇతర కేంద్ర-సహాయక ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రవేశం కోసం జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు హాజరు కావడానికి విద్యార్థులు తప్పనిసరిగా జేఈఈ మెయిన్‌కు హాజరు కావాలి. ఆకాష్ బైజూస్ హైస్కూల్ మరియు హయ్యర్ సెకండరీ స్కూల్ విద్యార్థులకు బహుళ కోర్సు ఫార్మాట్లలో ఐఐటీ జె ఈ ఈ కోచింగ్‌ను అందిస్తోంది. ఇటీవలి కాలంలో, కంప్యూటర్ ఆధారిత శిక్షణను అభివృద్ధి చేయడంపై ఆకాష్ తన దృష్టిని పెంచింది. దాని ఐ ట్యూటర్ స్వీయ-వేగవంతమైన అభ్యాసాన్ని ప్రారంభించే మరియు తప్పిపోయిన ఉపన్యాసాలతో విద్యార్థులకు సహాయపడే రికార్డ్ చేయబడిన వీడియో ఉపన్యాసాలను అందిస్తుంది. మాక్ టెస్ట్‌లు నిజమైన పరీక్షా దృష్టాంతాన్ని అనుకరిస్తాయి, తద్వారా విద్యార్థులకు అవసరమైన అవగాహన మరియు పరీక్షను ఎదుర్కోవడంలో విశ్వాసం లభిస్తుంది.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఆధ్యాత్మిక తత్వం మనసుకు దశ దిశ నిర్దేశిస్తుంది

భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా 225 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు.

ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

### పట్టాలెక్కిన మరో రెండు వందేభారత్ రైళ్లు

శోలాపుర్, అక్కల్ కోట్, ఇంకా , తులజాపుర్ తీర్థయాత్ర లు మరింత గా సుగమం అవుతాయి" అని ఆయన అన్నారు.

వందే భారత్ రైలు ఆధునిక భారతదేశం యొక్క వైభవోపేతమైనటువంటి ముఖచిత్రం అని ప్రధాన మంత్రి అన్నారు. "ఇది భారతదేశం యొక్క వేగాని కి మరియు విస్తృతి కి అద్దం పడుతుంది" అని ఆయన అన్నారు. వందే భారత్ రైళ్ళ ను ప్రారంభించడం లో వేగాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఇంతవరకు దేశం లో 17 రాష్ట్రాల లోని 108 జిల్లాల ను కలుపుతూ రాక పోకలు జరిపేటటువంటి 10 వందే భారత్ రైళ్ళు ఆరంభమయ్యాయని తెలియ జేశారు. ఈ రోజు న మొదలైన అనేక ప్రాజెక్టులు 'జీవించడం లో సౌలభ్యాన్ని' పెంచుతాయంటూ ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎత్తున కట్టిన రహదారి తూర్పు, శివారు ప్రాంతాల ను మరియు పశ్చిమ శివారు ప్రాంతాల ను, అలాగే అండర్ పాస్ ను కలుపుతుంది అని ఆయన అన్నారు.

21వ శతాబ్దాని కి చెందిన భారతదేశం కోసం సార్వజనిక రవాణా ను మెరుగు పరచవలసిన అవసరం ఉంది. అది పౌరుల కు జీవన సౌలభ్యాన్ని పెద్ద ఎత్తున అందజేస్తుంది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. ఆధునిక రైళ్ళ ను ప్రారంభించడం వెనుక ఉన్నటువంటి ఈ ఆలోచనా విధానం గురించి ఆయన ప్రముఖం గా పేర్కొన్నారు. ఈ ఆలోచనల సరళి ని మొట్ట మొదటిసారి గా బడ్జెటు సైతం బలపరుస్తోంది. మౌలిక సదుపాయల అభివృద్ధి కి ప్రత్యేకం గా 10 లక్షల కోట్ల రూపాయల ను కేటాయించడం జరిగింది. దీనిలో రైల్ వే ల వాటా 2.5 లక్షల కోట్లు గా ఉంది అని ఆయన వివరించారు. మహారాష్ట్ర కు రైలు బడ్జెటు ను ఇదివరకు ఎన్నడూ ఎరుగనంత గా పెంచడమైంది అని ప్రధాన మంత్రి చెప్పారు. డబల్ ఇంజన్ ప్రభుత్వం యొక్క ప్రయాసల తో మహారాష్ట్ర లో సంధానం శరవేగం గా ముందుకు సాగుతుందన్న ఆశ ను ఆయన వ్యక్తం చేశారు.

"ఈ బడ్జెటు తో మధ్య తరగతి ని బలపరచడమైంది" అని ప్రధాన మంత్రి అన్నారు. జీతాల ను అందుకొనే వర్గాల అవసరాల ను మరియు సొంతం గా వ్యాపారాలు చేసుకొంటున్న వర్గాల అవసరాల ను ఈ సంవత్సరం లో బడ్జెటు పరిష్కరించడమైందని ఆయన అన్నారు. 2 లక్షల రూపాయాల కు పైగా ఆదాయం కలిగిన ఉన్న వ్యక్తుల పైన 2014వ సంవత్సరాని కంటె పూర్వం పన్నుల ను విధించేవారని, అయితే ఇప్పటి ప్రభుత్వం మొదట్లో దీనిని 5 లక్షల రూపాయల కు పెంచడం ఒక్కటే కాకుండా, ఈ సంవత్సరం బడ్జెటు లో ఈ పరిమితి ని 7 లక్షల రూపాయల కు తీసుకు పోయిందని ఆయన వివరించారు. "యుపిఎ ప్రభుత్వ కాలం లో 20 శాతం పన్నుల ను చెల్లించిన వర్గాలు ప్రస్తుతం ఎటువంటి పన్నుల ను చెల్లించవలసిన పని లేదు" అని ప్రధాన మంత్రి అన్నారు. కొత్త గా ఉద్యోగాల లో చేరిన వ్యక్తులు ప్రస్తుతం అధిక మొత్తం లో పొదుపు చేసుకొనే అవకాశాన్ని దక్కించుకొన్నారు అని కూడా ఆయన ప్రముఖం గా ప్రకటించారు.

'సబ్ కా వికాస్ - సబ్ కా ప్రయాస్' స్ఫూర్తి ని ప్రోత్సహించేటటువంటి ఈ బడ్జెటు ప్రతి ఒక్క కుటుంబాని కి బలాన్ని ప్రసాదిస్తుంది, అంతేకాకుండా, అభివృద్ధి చెందినటువంటి భారతదేశాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ సందర్భం లో మహారాష్ట్ర గవర్నరు శ్రీ భగత్ సింహ్ కోశియారీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్ నాథ్ శిండే, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్‌ణవీస్, రైల్ వే ల శాఖ కేంద్ర మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, సూక్ష్మ, లఘు మరియు మధ్యతరహా వ్యాపార సంస్థ ల శాఖ కేంద్ర మంత్రి శ్రీ నారాయణ్ రాణె, సహాయ మంత్రులు శ్రీ రాందాస్ అఠావలే, శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్ లతో పాటు, మహారాష్ట్ర ప్రభుత్వం లో మంత్రులు, తదితరులు పాలుపంచుకొన్నారు.

ముంబయి లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ లో ముంబయి-శోలాపుర్ వందే భారత్ మరియు ముంబయి-సాయినగర్ శిర్డి వందే భారత్ రెండు రైళ్ళ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పచ్చజెండా ను చూపి ప్రారంభించారు. న్యూ ఇండియా కై మెరుగైనటువంటి, సమర్థమైనటువంటి, ప్రయాణికుల కు మిత్రపూర్వకం గా ఉండేటటువంటి రవాణా సంబంధి మౌలిక సదుపాయాల ను అందించాలన్న ప్రధాన మంత్రి దార్శనికత ను సాకారం చేసే దిశ లో ఒక ముఖ్యమైన అడుగు అని చెప్పాలి.

ముంబయి-శోలాపుర్ వందే భారత్ రైలు దేశం లో ప్రారంభం అయ్యే తొమ్మిదో వందే భారత్ రైలు కానుంది. ఈ కొత్త ప్రపంచ శ్రేణి రైలు ముంబయి కి, శోలాపుర్ కు మధ్య సంధానాన్ని మెరుగు పరుస్తుంది. అంతేకాకుండా, శోలాపుర్ లోని సిద్ధేశ్వర్, అక్కల్ కోట్, తులజాపుర్, శోలాపుర్ కు సమీపం లో గల పంఢర్ పుర్ కు, ఇంకా పుణే కు దగ్గర లోని ఆలందీ వంటి ముఖ్యమైన తీర్థయాత్ర స్థలాల కు ప్రయాణించడాని కి మార్గాన్ని సైతం సుగమం చేస్తుంది.

ముంబయి-సాయినగర్ శిర్డి వందే భారత్ రైలు దేశం లో పరుగులు తీయబోయేటటువంటి పదో వందే భారత్ రైలు కానుంది. ఇది కూడా మహారాష్ట్ర లోని ప్రముఖ తీర్థయాత్ర కేంద్రాలైన నాశిక్, త్రయంబకేశ్వర్, సాయినగర్ శిర్ డీ, ఇంకా శని శింగణాపుర్ లకు సంధానాన్ని మెరుగు పరచనుంది.

ముంబయి లో రహదారుల మీద వాహనాల రాకపోకల తాలూకు రద్దీ ని కాస్త తగ్గుముఖం పట్టించడం కోసం సాంతాక్రూజ్-చెంబూర్ లింక్ రోడ్డు (ఎస్ సిఎల్ఆర్) ను మరియు కురార్ అండర్ పాస్ ను ప్రధాన మంత్రి దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు. కుర్ లా నుండి వకోలా, ఇంకా ఎమ్ టిఎన్ఎల్ జంక్షన్ వరకు, బికెసి నుండి కుర్ లా లోని ఎల్ బిఎస్ ఫ్లయ్ ఓవర్ వరకు సాగిపోయే ఎలివేటెడ్ కారిడార్ ను కొత్తగా నిర్మించడం జరిగింది. ఇది నగరం లో తూర్పు ప్రాంతాని కి మరియు పశ్చిమ ప్రాంతాని కి మధ్య కనెక్టివిటీ ని పెంపొందింప చేయడానికి తోడ్పడనుంది. ఈ రాస్తాలు వెస్టర్న్ ఎక్స్ ప్రెస్ హైవే (డబ్ల్యుఇహెచ్) ను ఈస్టర్న్ ఎక్స్ ప్రెస్ హైవే తో కలిపి తద్వారా తూర్పు శివారు ప్రాంతాల ను మరియు పడమర శివారు ప్రాంతాల ను చక్కగా సంధానించ గలుగుతాయి. కురార్ అండర్ పాస్ అనేది డబ్ల్యుఇహెచ్ తాలూకు ట్రాఫిక్ సమస్యల ను తగ్గించడం లో ఎంతో కీలకమైన పాత్ర ను పోషించేటటువంటి ప్రాజెక్టు. ఇది డబ్ల్యుఇహెచ్ లో మలాడ్ ను, కురార్ ను జత పరుస్తుంది. ఈ అండర్ పాస్ వల్ల ప్రజలు సులభం గా రోడ్డు ను దాటి పోగలుగుతారు. అంతేకాదు, వాహనాలు డబ్ల్యుఇహెచ్ మీది భారీ ట్రాఫిక్ లోకి చేరే అగత్యం లేకుండానే పయనించగలుగుతాయి.

### ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై అధ్యయనం చేయాలి

ఏయూలో ఇప్పటికే 20కిపైగా చెయిర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు అయ్యాయని వివరించారు. ఐఓసిఎల్‌తో తమ భాగస్వామ్యం మరింత బలోపేతం చేస్తామన్నారు. పరిశోధన రంగంలో కలసి పనిచేస్తామన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐపిఆర్ చెయిర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం, ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, డీన్ ఆచార్య కె.బసవయ్య, ఐఓసిఎల్ టెక్నాలజీ విభాగం ఇ.డి కన్నన్,ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణంలో కులగణనపై జాతీయ పార్టీలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ స్థాయిలో జనగణన జరుగుతున్న ఈ సందర్భంలో బీసీల కూడా కుల గణన జరగాలని పలు సంఘాలు చేస్తున్న డిమాండ్ పై వైసీపీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచిందని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కులగణనపై సిద్ధంగా లేని పరిస్థితుల్లో మరికొన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళుతున్నమనీ వైయస్సార్సీపి రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వి విజయసాయి రెడ్డి తెలిపారు. ఈరోజు పార్లమెంటు సమావేశాలు ముగిసిన అనంతరం విశాఖపట్నం విచ్చేసిన వి విజయసాయి రెడ్డిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రీ వేణుమాధవ్ మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పార్లమెంట్లో బీసీల డిమాండ్ల పట్ల కమిట్మెంట్తో మరికొన్ని రాజకీయ పార్టీలతో కూడా కలిసి కేంద్రంపై ఒత్తిడి చేస్తున్న విధానాన్ని విజయసాయి రెడ్డి తెలిపినట్లు కర్రీ వేణుమాధవ్ తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున అభినందనలు చెప్పవలసిందిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు విశాఖపట్నం ఎయిర్పోర్టులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ ఢిల్లీ ఇంచార్జ్ కలిసారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే బీసీలకు చేస్తున్న అనేక కార్యక్రమాలు దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమం రాజకీయ అవకాశాలు బడుగు బలహీన వర్గాలకు అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కర్రీ వేణుమాధవ్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు

# బాబా సాహెబ్ అంబేద్కర్ సాక్షిగా... తూరంగిలో ? .....



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జగన్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని... ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గొప్ప లు చెప్పుకోవడమే కానీ గ్రామస్థాయిలో చేసింది ఏమీ లేదని, ప్రభుత్వ వచ్చి మూడు సంవత్సరాలు పైబడుతున్న ఇంకా చాలా ప్రాంతాలు వెనకబాటు తనమే ఇంకా వెక్కిరిస్తూ చూస్తుందని తూరంగు మాజి ఎం పి టి సి పితాని వెంకటరాము ఆరోపించారు. దీనికి సంబంధించి కొన్ని వివరాలను వెల్లడించారు. రూరల్ మండలం తూరంగి గ్రామంలో మీసాలచిన్నయ్యపేట ప్రాం తంలో విరిగిపోయిన రోడ్లు, పగిలి పోయిన కలవర్లు, పాడైపోయిన డ్రైనేజీ లు, చిన్న చినుకు పడితే మునిగిపోయే రోడ్లు వదిలేసి గ్రామంలో కొంతమంది పెత్తందారులు వారి ప్రాంతంలో రోడ్లు మీద రోడ్లు వేసుకుంటున్నారే కానీ ఇలాంటి ప్రాంతాల్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ అధికారులు ఆసక్తి చూపించడం లేదని స్పష్టం చేశారు . కనీసం స్థానిక రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు కూడా పట్టించుకోకపోవడం విశేషమన్నారు. ఇదే ప్రాంతంలో పూస్ గొల్లలు (గంగిరెడ్లు) నివసిస్తున్న ప్రాంతంలో తాగడానికి కూడా మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నార ని,చుట్టూ అపరిశుభ్ర ప్రాంతంలోనే వారు నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి నివాసాల మధ్య చిన్నచిన్న బాటలు కూడా వెయ్యలేదంటే స్థానిక నాయకులు, పంచాయతీ అధికారులు వీరి మీద చూపించే ప్రేమ ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. అసలు ఎస్సీ ఎస్టీలకు చెందవలసిన నిధులు ఏమైపోతున్నట్టు ప్రభుత్వ ఉన్నతాధి కారులు నిగ్గు తేల్చాలన్నారు. అన్ని కులాలను సమానంగా చూస్తామని చెప్పే రాజకీయ నాయకులు ఈ ప్రాం తం మీద ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాల నాయకులు గ్రామస్థాయిలో జరుగుతు న్న ఇలాంటి చిన్న చిన్న విషయాలపై కూడా చూసి చూడనట్లు పోవటం అధికార పార్టీకి భయపడినట్లే కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా తూరంగిలో ఇండ్ల పట్టా లబ్ధిదారులకు పట్టాలు అందుతాయా లేదా అని ప్రశ్నించారు. దీనిపై త్వరలో పోరాటం చేయనున్నట్లు పితాని స్పష్టం చేశారు.

# చాకచక్యంతో గంజాయిని పట్టుకున్న పోలీసులకు అభినందన



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు,విశాఖపట్నం ఎస్ ఈ బి జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ నగరంలో గంజాయి అక్రమ రవాణా పైన సెబ్ అధికారులు ఉక్కుపాదం మోపుతు న్నారు. వరుసగా దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. ముందస్తు సమాచారం మేరకు బృందాలుగా ఏర్పడిన సెబ్ పోలీసులు వేపగుంట జంక్షన్ నుంచి హనుమంత వాక వరకు సినీ ఫక్కీ లో చేజింగ్ చేసి 150 కేజీ ల గంజాయి, ఒక బ్రీజ్జా స్వాధీనం చేసుకున్నారు.నగరం లోకి భారీగా సరఫరా అవుతుందని సమాచారం రావటం తో ఎస్ ఈ బి అధికారులు వేపగుంట జంక్షన్ వద్ద రూట్ వాచ్ నిర్వహించారు. అధికారులను గమనించిన స్మగ్లర్లు కార్ ను అడవివరం జంక్షన్ మీదుగా హనుమంతవాకకు మళ్ళించారు. మరో ఎస్ ఈ బి అధికారుల బృందం హనుమంతు వాక వద్ద కాపు కాయడంతో గంజాయితో సహా కారును వదిలేసి నిందితుడు పరారయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న విశాఖపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు కారును గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన నిందితులను గుర్తించి త్వరలోనే అరెస్టు చేయడం జరుగుతుందని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ శ్రీ బమ్మిడి. శ్రీనివాసరావు తెలిపారు.నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా అడ్డుకోవడంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని ఎస్ ఈ బి జాయింట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసును చేదించడంలో పాల్గొన్న ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ బి శ్రీనాథుడు మరియు సహచర సిబ్బందిని గంజాయి అక్రమ రవాణాను సమర్థంగా అడ్డుకున్న అధికారులను ఆయన అభినందించారు.

# 12న మాస్టర్ ఇ.కె సంస్కృతీ సదన్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తాటిచెట్లపాలెంలో ఉన్న "మాస్టర్ ఇ.కె. సంస్కృతీ సదన్" లో ఈ నెల 12వ తేదీ, ఆదివారం ఉదయం 9గం. నుండి 12గంటల వరకు సెవెన్ హిల్స్ హాస్పిటల్ సౌజన్యంతో లిఉచిత మెగా వైద్యశిబిరం - ఉచిత రక్త పరీక్షలులి నిర్వహిస్తున్నట్లు ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ తెలిపారు.

నగరంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఎం. ఎన్ రాజు , కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ .సి హెచ్ వరప్రసాద్ పర్యవేక్షణలో గుండె వ్యాధుల పరీక్ష ఇ సి జి, హైటు, వెయిట్ , రక్తపోటు, చక్కెరవ్యాధి తదితర రక్త పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను కూడా అందజేస్తారని, ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణకు వైద్యులు పలు సలహాలను సూచిస్తారని సత్యదేవ్ తెలిపారు..

అవసరమైనవారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు గావించి సంపూర్ణ వైద్య సహాయం అందిస్తామని సెవెన్ హిల్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేశ్ పేర్కొన్నారు. స్థానిక ప్రాంతవాసులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా చింతలపాటి సత్యదేవ్ విజ్ఞప్తి చేసారు. జగద్గురుపీఠం ఆధ్వర్యంలో 1995వ సం.నుండి ఉచితంగా హెూమియో వైద్యం, టైలరింగ్ వంటి వృత్తి విద్యా కోర్సులు తదితర రంగాలద్వారా సంస్కృతీ సదన్ లో సేవలను అందిస్తోంది.

# ప్రత్యేక హోదా సాధన పోరాటంకై సిద్ధం కండి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర విభజన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేడు మాట మార్చి, రాష్ట్ర ప్రజలందరికీ మోసం చేసిందని కావున రాష్ట్ర భవిష్యత్తు పురోగతిపై రాష్ట్ర ప్రజలందరూ ఏకమై ప్రత్యేక హోదాకై పోరాడి సాధించుకోవాల్సిన అవసరం మనపై ఉందని హోదా సాధన పోరాటానికై విద్యార్థిని విద్యార్థులు అందరూ ఏకం కావాలని సభ నాయకులు అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం స్థానిక ఏపీ ఎన్జీవో హోం భవనంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.పండు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది జోగారావు, ప్రముఖ కవి రచయిత గంటేడ గౌరినాయుడు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, టిడిపి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్, జనసేన జిల్లా కన్వీనర్ వంగల దాలినాయుడు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి. ఇందిరా, పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ సోమేశ్వరరావు తదితరులు విచ్చేసి పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది జోగారావు మాట్లాడుతూ ఎన్నికల అనంతరం రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన అని, ఆ పక్షంలో వాటి హక్కులకై పోరాడడం ప్రజల నైతిక హక్కుని తెలిపారు. అనంతరం గంటేడ




గౌరినాయుడు మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం కృషి చేస్తున్న విద్యార్థి యువకులను చూసి రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ మేలుకోవాలని కోరారు. బ్రిటిష్ కాలం నాటి బానిస బతుకులు మరలా భవిష్యత్తులో రానివ్వకుండా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ కవితలతో పాటలతో విద్యార్థి యువకులను ఉత్తేజపరిచారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. రామ్మోహన్ మాట్లాడుతూ భవిష్యత్తు యువతరమని, విద్య వైద్యం ఉపాధి లక్ష్యాల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు యాడఉన్నాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కుయుత్తులాడుతుందని తగిన బుద్ధి చెప్పేందుకు చలో పార్లమెంట్ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా సాధనకై సమర బస్సు యాత్ర అనేక నిర్బంధాలు దాడులు ఎదుర్కొని జయప్రదం అయిందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మోసం చేసి రాష్ట్ర, దేశ సంపాదను కార్పొరేట్లకు దారా దత్తం చేస్తూ ఇచ్చిన హామీని అమలు చేయాలని పోరాటం చేస్తున్న వారిపై రాజ దేశద్రోహం కేసులు పెడుతుందని, బిజెపి పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో దేశీయ విశ్వవిద్యాలయాలు గాని వైద్య సంస్థలు గాని ఉపాధి అవకాశాలు నెలకొల్పే పరిశ్రమలు గాని ఏర్పాటు చేయకుండా తీవ్ర ద్రోహం చేసిందని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

ఒకే మతం ఒకే భాష ఒకే దేశం పేరుతో దాడులు చేపడుతుందని దీనిని ఖండించాలని కోరారు. టిడిపి మాజీ ఎమ్మెల్సీ ద్వారపూ రెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ మెడలు వంచైనా ప్రత్యేక హోదా సాధించాలని, మోడీ తీసుకొస్తున్న ప్రతి కర్తవ్యాన్ని రాష్ట్రంలో అమలు చేపడుతుందని దీనిని ప్రజలందరూ గమనించాలని అన్నారు. హోదా విభజన హామీల సాధనకే విద్యార్థులు యువకులు చేపడుతున్న పోరాటాలలో మా యొక్క మద్దతు ఎల్లవేళలా నిలుస్తుందని తెలిపారు. జనసేన నాయకులు వంగల దాలినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు మంచినీరు సౌకర్యం విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు పి.రాజశేఖర్, ఎం. వెంకటరమణ మాట్లాడుతూ గిరిజన సెంట్రల్ మైనింగ్ యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని, విశాఖపట్నంకు రైల్వే జోన్ ప్రకటించాలని, విద్యా వైద్య సంస్థలు ఏర్పాటు చేయాలని, రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభస్సు అనంతరం ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అనే నినాదంతో వక్తలు విద్యార్థిని విద్యార్థులు యువకులు అభివాదం చేస్తూ నినధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాజు, ఉపాధ్యక్షులు సిహెచ్ సింహాచలం, కె. భాస్కర్, గంగారావు మరియు విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# వి.సి.సి ఐ మహిళా విభాగం ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నివారణ శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లైంగిక వేధింపుల నివారణ శిబిరాన్ని విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగం వారు ఐ.ఐ.ఎ.ఎమ్ కళాశాల, ఎమ్.వి.పి కాలనీలో లైంగిక వేధింపుల నివారణ శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో లీడర్షిప్ అండ్ మేనేజ్మెంట్ ట్రైనర్ డాక్టర్ హేమ, ఆళ్వార్ దాస్ గ్రూప్ డైరెక్టర్ మరియు విసిసిఐ మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మరియు విజయ రవీంద్ర, విసిసిఐ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్, శ్రీమతి జీజా వల్సరాజ్ లు ఈ కార్యక్రమం లో అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వి సి సి ఐ, మహిళా విభాగం గౌరవ కార్యదర్శి, శ్రీమతి అనిలా నార్ల, మరియు వి.సి.సి.ఐ మహిళా విభాగం సభ్యులు, 90 మంది సమత కళాశాల, మరియు ఆళ్వార్ దాస్ పబ్లిక్ స్కూల్ మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లైంగిక వేధింపులు అంటే ఏమిటి, మహిళ తనను తాను ఎలా రక్షించుకోవాలి మరియు లైంగిక వేధింపులకేసులను నిరోధించేందుకు యాజమాన్యం చేపట్టు తున్న బాధ్యతల గురించి చర్చించారు. ఈ శిబిరం మహిళ కు ఉద్దేశించి విద్యాసంబంధమైన మరియు అవగాహన సదస్సు. దీనిలో హాజరైన మహిళా సభ్యులు అందరూ ఈ సదస్సు లో జరిగిన అంశాలను అర్థం చేసుకొని వారి యొక్క సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# రైతుల వద్ద ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి టి డి పి, సిపిఎం డిమాండ్

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైతుల వద్ద కల్లాల్లో ఉన్న నిల్వ ధాన్యం మొత్తం వెంటనే కొనుగోలు చేయాలని టిడిపి సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు ఈరోజు జిఎంవలస మండలం దంగభద్ర గ్రామంలో గ్రామ సర్పంచ్ జోగు భుజంగా నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పల్లవరాజు సిపిఎం నాయకులు కొల్లి గంగు నాయుడు కోరంగి సీతారాం కలసి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా తెలియజేశారు రైతు భరోసా కేంద్రం సిబ్బందికి మెమోరాండం ఇచ్చారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు రైతుల వద్ద ఉన్న ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని ప్రకటన చేశారని పార్వతీపురం మన్యం జిల్లాలో 95% ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా అధికారులకు కిందిస్థాయి అధికారులు తప్పుడు సమాచారం అందిస్తున్నారని వాస్తవం అది కాదని నాయకులు అన్నారు దంగ భద్ర లోనే దాదాపు 15 వేల ప్యాకెట్లు ధాన్యం కల్లాల్లో నిలువున్నాయని ఇవన్నీ అధికారులకు తెలియవా అని అన్నారు రైతులు గత నెల 15 రోజులుగా నూర్పు చేసి కళ్ళల్లో ధాన్యం నిల్వ ఉంచడం వల్ల ధాన్యం తేలికైపోతున్నాయని వర్షాలు వచ్చినా తుఫాన్ వచ్చిన మొత్తం ధాన్యం పాడైపోతాయని అలాగే అనేక చోట్ల అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు భయాందోళన గురవుతున్నారని అన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా పాటించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా పాటించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం ఫిబ్రవరి 9న శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు షెడ్యూల్ జారి చేసిందని ఆయన చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున పార్వతీపురం మన్యం జిల్లాలో గల పోటీ చేయుచున్న అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు క్రింది పేర్కొన్న ప్రవర్తనా నియమావళిలోని అంశములను తు.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ జారీ

16.02.2023 (గురువారం) నామినేషన్లకు చివరి తేది

23.02.2023 (గురువారం) నామినేషన్ల పరిశీలన

24.02.2023(శుక్రవారం) అభ్యర్థి ఉపసంహరణకు చివరి తేది

27.02.2023 (సోమవారం) పోలింగ్ తేది - 13.03.2023 (సోమవారం)

పోలింగ్ వ్యవధి ఉదయం 08.00 గం నుండి సాయంత్రం 04.00 గం ల వరకు ఓట్ల లెక్కింపు -16.03.2023 (గురువారం) ఎన్నికల ప్రక్రియ ముగింపు తేది

21.03.2023 (మంగళవారం)

ఎన్నికల నియమావళి వివరాలు

1) మంత్రులు, కేంద్ర లేదా రాష్ట్ర (ముఖ్యమంత్రితో సహా) ఈ క్రింది షరతులకు లోబడి జిల్లాలో అధికారిక పర్యటన చేయవచ్చు:-

(ఎ). పట్టభద్రుల నియోజకవర్గాలకు చెందిన ఏ విద్యా సంస్థ ప్రారంభోత్సవాలు / శంకుస్థాపనలు చేయకూడదు.(బి) అధికారిక సందర్శనను ఎన్నికల సంబంధిత పని/ పర్యటనలతో కలపకూడదు.(సి) పోలింగ్ జరిగే నియోజక వర్గాల పట్టభద్రులను ప్రభావితం చేసే అవకాశం ఉన్న కొత్త విధానాలను లేదా కార్యక్రమాలను గురించి ఎలాంటి ప్రకటన ఉండకూడదు.II) రాష్ట్ర శాసన మండలి ద్వైవార్షిక ఎన్నికలు జరుగుతున్న జిల్లాలోని ఎన్నికల సంబంధిత పనులకు సంబంధించిన ఏ ర్యాంకు అధికారిని, పట్టభద్రుల నియోజకవర్గాల్లోని విద్యాసంస్థల సమస్యలకు సంబంధించి మంత్రులు పిలిచే సమావేశాలకు హాజరు కావాలసిందిగా పిలవకూడదు. ఎన్నికలు జరుగుతున్న పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి వ్యక్తిగత పర్యటనలో మంత్రిని కలిసిన ఏ అధికారి అయినా సంబంధిత సర్వీసు నిబంధనల ప్రకారం అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్లుగా పరిగణించబడుతుందిబీ మరియు అతను ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 129 (1)లో పేర్కొన్న అధికారి అయితే, అతను అదనంగా ఆ సెక్షన్ యొక్క చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు పరిగణించబడుతుంది. దాని క్రింద పేర్కొనబడిన శిక్షార్హమైన చర్యకు బాధ్యత వహించవలసి ఉంటుంది. III) స్థానిక అధికారుల నియోజక వర్గంలోని ఓటర్లలో భాగమైన ఏ లోకల్ అథారిటీ సభ్యుడిని, ఏ మంత్రి (మంత్రి హోదాలో)ని ఏ అధికారిక సమావేశానికి/వీడియో కాన్ఫరెన్స్ కు పిలవకూడదు. స్థానిక సంస్థల సాధారణ సమావేశాలు, అవసరమైనప్పుడు, జిల్లాకు సంబంధించిన జిల్లా ఎన్నికల అధికారి ముందస్తు అనుమతితో నిర్వహించవచ్చు. IV) ఏ మంత్రి అయినా తన ఉనికిని ప్రస్ఫుటంగా కనిపించేలా ఏ రకమైన సైరన్లు, అతికించబడిన ఏదైనా రంగు లేదా బీకాన్ లైట్లు కలిగిన పైలట్ కార్లు లేదా కార్(లు) నియోజక వర్గానికి తన వ్యక్తిగత పర్యటన సమయంలో ఉపయోగించరాదు. V) ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు, ప్రభుత్వ శాఖలలో ఓటర్లను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేసే ఎటువంటి విధాన ప్రకటన లేదా కార్యక్రమం ప్రారంభించకూడదు.%ఎ×%) మైదానాలు మొదలగు బహిరంగ ప్రదేశాలలో ఎన్నికల సమావేశాలను నిర్వహించడానికి మరియు ఎన్నికల విషయంలో విమానాలు, హెలికాప్టర్ కోసం హెలీపాడు వినియోగించడానికి అధికారంలో ఉన్న పార్టీచే గుత్తాధిపత్యం చూపరాదు. First-cum-First serve ఆధారంగా ఇతర పార్టీలకు మరియు అభ్యర్థులకు కూడా అనుమతించాలి. VII) సమాచార సాంకేతిక వేదికను (IT Platform) వినియోగించి, ఓటరును ప్రభావితం చేసే ఏ MP/MLA/MLC పథకాలు, పనులకు సంబంధించిన కొత్త మంజురులు జారీ చేయరాదు. VIII) స్టాటిక్ సర్వైలెన్స్ బృందాల మోహరింపు మినహా, శాసన మండలి ద్వైవార్షిక ఎన్నికల సమయంలో ధన బలం యొక్క ప్రతికూల పాత్రపై నియంత్రణకు మరియు నల్లధనం తరలింపును తనిఖీ చేయడానికి 29.05.2015న జారీ చేయబడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ విధానం వర్తించేలా చేయాలి.%×ఄ%) ద్వైవార్షిక ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే ఎన్నికల వ్యయ పర్యవేక్షణపై టీవీ ఛానెళ్ళు/ కేబుల్ నెట్వర్క్ లు, ప్రైవేట్ ఎఫ్ఎం ఛానెళ్ళు, సినిమా హాళ్లు, ఆడియోలతో సహా బహిరంగ ప్రదేశాలలోని, సామాజిక మాధ్యమాలలోని దృశ్య ప్రదర్శనలు ఎన్నికల ప్రకటనల ముందస్తు ధృవీకరణ కోసం Compendium of instructions లో సూచించిన విధంగా రాష్ట్ర, జిల్లా స్థాయి MCMC నియమించబడాలి. ప్రచారం సమయంలో రాజకీయ కార్యకర్తల సాధారణ ప్రవర్తనను కూడా పర్యవేక్షిస్తుంది. X) TV ఛానెళ్ళు / కేబుల్ నెట్వర్క్, ప్రైవేట్ FM ఛానెల్లతో సహా రేడియో, సినిమా హాళ్లు, పబ్లిక్ ప్లేస్, సోషల్ మీడియాలో ఆడియో విజువల్ డిస్ప్లేలు విషయంలో వలె ఎన్నికల ప్రచారంలో ఫోన్లో బల్క్ %హమీ%లు/వాయిస్ సందేశాలు ఎన్నికల ప్రకటనల ముందస్తు ధృవీకరణ పరిధిలో ఉండాలి. ఎలక్ట్రానిక్ మీడియా కు సంబంధించిన ఇతర మోడ్ లకు వర్తించే న్యాయపరమైన నిబంధనలు బల్క్ %హమీ%లు/వాయిస్ సందేశాలకు కూడా వర్తిస్తాయి. XI) సెక్షన్ 135C ప్రకారం, ప్రజా ప్రాతినిధ్యం చట్టం లోని సెక్షన్-25లో నిర్వచించబడిన పోలింగ్ ప్రాంతాలలో "డ్రై-డే".. ప్రకటించాలి. ఇది శాసన మండలి నియోజకవర్గాల ఎన్నికలకు వర్తిస్తుంది. XII) లోకసభ/శాసన సభలు ఎన్నికల సందర్భంలో వలె ప్రచార సమయంలో కాన్వాయ్ వాహనాల దుర్వినియోగం మరియు నియంత్రణకు సంబంధించిన నిబంధనలు శాసన మండలి ఎన్నికలకు కూడా వర్తింపజేయబడతాయి. XII) లోకసభ/శాసన సభలు ఎన్నికల సందర్భంలో వలె ప్రచార వ్యవధి ముగిసిన వెంటనే అంటే, పోల్ ముగియడానికి 48 గంటల ముందు నియోజకవర్గంలో రాజకీయ కార్యకర్తల ఉనికి కి సంబంధించిన నిబంధనలు శాసన మండలి ఎన్నికలకు కూడా వర్తింపజేయబడతాయి.

ఇంకనూ ఎన్నికలు కమిషన్ చే క్రింది వివరణలు ఇవ్వబడ్డాయి.(ఎ) హెూటళ్లు/రిసార్టులు మరియు ఇతర అటువంటి ప్రదేశాలలో ఓటర్లను ఉంచే పద్ధతి, ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభ పరచడమే అవుతుంది. ఇది, సాధారణ ప్రవర్తనా నియమావళి లోని పేరా -1(4) మరియు IPC సెక్షన్ 171 B క్రింద ఉల్లంఘనగా పరిగణించబడుతుంది.(బి) ఏ రూపంలోనైనా అనగా గ్రాంట్-ఇన్-ఎయిడ్ వంటి ప్రభుత్వ సహాయం పొందుతున్న అన్ని సంస్థల గృహాలు "విశ్రాంతి గృహాలు/డాక్ బంగ్లాలు లేదా ఇతర ప్రభుత్వ వసతి గృహాలు మరియు అతిథి గృహాలు" అనే పదబంధం MCC యొక్క పేరా (VII- (ii)) క్రిందకి వస్తుంది.ఎన్నికల నియమావళి అమల్లో ప్రతి ఒక్కరూ సహకరించి, జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరుగుటకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీక్షేత్రమ్ లో కృష్ణావతారంలో దర్శనిమిచ్చిన శ్రీనివాసుడు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయం లో శ్రీకృష్ణావతారంలో శ్రీనివాసుడు దర్శనిమిచ్చారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారిని కృష్ణుని అవతారంలో అలంకరించారు. దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాసరమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు జరిపారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుడితే రూ. 50 వేల బాండ్



త్రిపుర అసెంబ్లీకి ఈ నెల 16న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార బీజేపీ ఉచితాల వర్షం కురిపించింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రజలపై హామీల జడివాన కురిపించారు. రాష్ట్రంలో తమకు మళ్లీ పగ్గాలు అప్పగిస్తే ఆదివాసీలకు మరింత స్వయం ప్రతిపత్తి కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ఆదివాసీలకు చట్టపరమైన, పాలన, ఆర్థిక అధికారాలు అప్పగిస్తామని నడ్డా పేర్కొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆడపిల్లలు పుడితే బాలికా సమృద్ధి యోజన కింద రూ. 50 వేల బాండ్ ఇస్తామని, ప్రతిభావంతులైన కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు, రెండు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. పీఎం కిసాన్ కింద ప్రస్తుతం అందిస్తున్న రూ. 6 వేల సాయాన్ని రూ. 8 వేలకు పెంచుతామని, మహారాజా విక్రమ్ మాణిక్య పేరిట ఆదివాసీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని నడ్డా హామీ ఇచ్చారు.

## రక్త హీనత నివారణకు అవగాహన కల్పించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రక్త హీనత నివారణకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. వీరఘట్టం మండలం బిటువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శుక్ర వారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మందుల లభ్యత తదితర వివరాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న ప్రసవాల వివరాలు పరిశీలించారు. జనవరి నెలలో మొత్తం 19 ప్రసవాలు జరుగగా 11 ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని వైద్యులు తెలిపారు. దీనిపై డి.ఎం.హెచ్.ఓ స్పందిస్తూ ప్రభుత్వ ఆసుత్రుల్లో ప్రసవాలు ఇంకా పెరగాలని ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలు, 10 నుండి 19 సంవత్సరాల బాలికలలో రక్త హీనత నివారణకు కృషి చేయాలని ఆయన సూచించారు. సి.డి, నాన్ సి.డి సర్వే విస్తృతంగా చేయాలని, బిపి, మధుమేహం పై అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టరు విధానం పక్కాగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మానస, నితీషా, డెమో వై.యోగేశ్వర రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చినగదిలి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రమణయ్య



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** చినగదిలి మండల తహసీల్దారుగా సనపాల రమణయ్య బాధ్యతలు స్వీకరించారు. గత తాసిల్దారుగా విధులు నిర్వహించిన పాల్ కిరణ్ కు కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రమణయ్య మాట్లాడుతూ 2017 శ్రీకాకుళంలో ఎమ్మార్వో గా , విశాఖపట్నం ఆర్డిఓ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటూ, ప్రభుత్వ భూముల విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడుతామని అన్నారు. కుల ధ్రువ పత్రాల విషయంలో కాల పరిధిలోపే అందజేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం 9వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.అనంతరం కొన్ని సమస్యలపై ఎమ్మార్వో తో చర్చించారు. అదేవిధంగా వివిధ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫైలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దాం



విజయనగరం: బోదకాలు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు, ప్రతీఒక్కరూ డిఇసి మాత్రలను వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి కోరారు. ఈ వ్యాధిని జిల్లా నుంచి పూర్తిగా తరిమివేసేందుకు, ప్రతీఒక్కరూ ఈ మాత్రలను వేసుకోవడం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. జాతీయ ఫైలేరియా నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా, స్థానిక కస్పా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో, డిఇసి, ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులచేత మాత్రలను మ్రింగించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫైలేరియా నిర్మూలనకు దేశవ్యాప్తంగా ఒక ఉద్యమంలా కృషి జరుగుతోందని చెప్పారు. దీనిలో భాగంగానే డిఇసి, ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ మాత్రలను అందరూ ఒకేసారి వాడినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. జిల్లాలో 23,96,000 మందికి, వలంటీర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. రెండేళ్లలోపు పిల్లలు, గర్భిణీలు, కొన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు మినహా, మిగిలిన వారంతా ఈ మాత్రలను వేసుకోవచ్చని చెప్పారు. డిఇసి మాత్రలను ఆరేళ్లలోపు పిల్లలు 1, 6-14 ఏళ్ల వయసు పిల్లలు 2, 15 ఏళ్లుపైబడిన వారు 3 చొప్పున భోజనానంతరం వేసుకోవాలన్నారు. నులిపురుగుల నిర్మూలనకు వీటితోపాటుగా ఒక ఆల్బెండజోల్ మాత్రను కూడా వేసుకోవాలని సూచించారు. ప్రతీఒక్కరూ ఈ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవడం ద్వారా, ఫైలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్‌వి రమణకుమారి, జిల్లా మలేరియా అధికారి తులసి, సహాయ మలేరియా అధికారి వెంకటరమణ, పాఠశాల హెచ్ఎం ఆర్.శంకర్రావు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిర్వహణకు నూతన కార్యవర్గం ఎన్నిక



**విజయనగరం:** విజయనగరం ప్రెస్ క్లబ్ కార్యకలాపాల నిర్వహణకు సంబంధించిన తాత్కాలిక నూతన కార్యవర్గం ఎంపిక ప్రక్రియ శుక్రవారం జరిగింది. పట్టణ పరిధిలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్, చిన్న మధ్య తరహా పత్రికల విలేకరులు, వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు, లోకల్ కేబుల్ టీవీ ఛానెళ్ల కేటగిరీల నుంచి 21 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశాల మేరకు స్థానిక నెహ్రూ యువ కేంద్ర భవనంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ భవిష్యత్తు కార్యాచరణపై సభ్యులందరూ సుదీర్ఘంగా చర్చించారు. ప్రెస్ క్లబ్ కార్యకలపాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, వీలైనంత త్వరగా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సమన్వయంతో ముందుకెళ్లాలని ఏకాభిప్రాయానికి వచ్చారు.

మీడియా మిత్రులకు అన్ని విధాలా అండగా ఉంటూ, సంక్షేమ సహాయ సహకారాలు అందించే విషయంలో అందరూ కలిసి కట్టుగా ముందుకెళ్లాలని తీర్మానించుకున్నారు. ఆరు నెలల పాటు తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటైన నూతన కార్యవర్గం అన్ని వర్గాల వారినీ కలుపుకుంటూ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని ముకుమ్మడి ప్రకటన చేశారు. స్నేహ పూర్వక వాతావరణంలో అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లి ప్రెస్ క్లబ్ ద్వారా మీడియా మిత్రులందరికీ అండగా నిలవాలని తీర్మానించుకున్నారు. ఇప్పటి వరకు బాధ్యతగా వ్యవహరించి ప్రెస్ క్లబ్ వ్యవహారాలను సజావుగా నిర్వహించిన అడ్ హాక్ కమిటీ సభ్యులకు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారికి సభ్యులంతా కరతాల ధ్వనులతో అభినందనలు తెలిపారు.

సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి. రమేశ్ తో పాటు ఏపీఆర్వో డి. నారాయణరావు, ఏవీఎస్ సత్యనారాయణ రావు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్యతరహా పత్రికలు, పీరియాడికల్స్ నుంచి పలువురు జర్నలిస్టులు, కెమెరా మెన్లు, ఫొటో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం సభ్యులు వీరే**

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో సభ్యులుగా ఎలక్ట్రానిక్ మీడియా నుంచి పీఎస్ శివ ప్రసాద్, బూరాడ శ్రీనివాస్, ఎం.ఎం.ఎల్. నాయుడు, వి. వెంకట జగన్నాథం, పెద్ద తరహా పత్రికల నుంచి కె. రమేశ్ నాయుడు, బీజీఆర్ పాత్రో, వీఎం పాత్రో, బి. శ్రీనివాస్, ఎ. సూరిబాబు, కె. శ్రీనివాసులు ఎంపికయ్యారు. చిన్నతరహా పత్రికలు, పీరియాడికల్స్ నుంచి పంచాది అప్పారావు, అవనాపు సత్యనారాయణ, వీఎంకె లక్ష్మణ రావు, ఎం.ఎస్.ఎన్. రాజు, జయరాజు, రవి చంద్రశేఖర్, గొర్లె సూరిబాబు, వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్ల విభాగం నుంచి కరీం, ఈశ్వర్, డి. సత్యనారాయణ, లోకల్ కేబుల్ టీవీ నుంచి కె. శేఖర్ ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి. రమేశ్ పేర్లను ప్రకటించారు.

## సిపిఎం ఆధ్వర్యంలో వ్యతిరేకిస్తూ ధర్నా




**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముసాయిదా బడ్జెట్ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం నాయకులు కే చిన్న రాజుగారు మాట్లాడుతూ గత బడ్జెట్ కంటే ఈ యొక్క బడ్జెట్ చాలా దుర్మార్గంగా కోతలు అన్ని రంగాల్లో విధించిందని ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో 60 వేల కోట్ల రూపాయలు తగ్గించడం దుర్మార్గమైన చర్యని ప్రజా సంక్షేమ రంగానికి అత్యధికంగా నిధులు కేటాయించవలసింది పోయి నిధులు తగ్గించడం అనేది చాలా దారుణం ప్రజలు కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక మాన్యం అభివృద్ధి చెందుతుందని పేదలను కొట్టి పెద్దలకు పెట్టే విధంగా ఈ రోజున కేంద్ర ప్రభుత్వం పరిపాలిస్తుందని బడా పెట్టుబడిదారులకు వేల లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వాళ్లకి టాక్స్ నామమాత్రంగా విధించడం అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను అదాని అంబానీకి అప్పచెప్పుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిపిఎం పార్టీగా వ్యతిరేకిస్తూ ఈ యొక్క నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు కరణం విశ్వనాథం కే నాగేశ్వరరావు కే మణి జి వీరబాబు ఎం సూరిబాబు కె సింహాచలం ఎస్ శ్రీను వి సూర్యనారాయణ గోవిందా చారి పి చంటి డి గోపాలకృష్ణ నాగేశ్వరరావు కె ప్రసాదు మోహనా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లలో అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్

**న్యూఢిల్లీ:** రైలు ప్రయాణీకులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు దేశంలోని అన్ని రైళ్ళు, రైల్వే స్టేషన్లలో అత్యవసర మందులు, మెడికల్ సామాగ్రి, ఆక్సిజన్ సిలిండర్ కలిగిన మెడికల్ బాక్సులను ఏర్పాటు చేసినట్లు రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అత్యవసర పరిస్థితులలో ప్రయాణీకులకు ఫస్ట్ ఎయిడ్ సేవలు చేసేలా ఫ్రంట్ లైన్ సిబ్బంది అయిన ట్రైన్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ), ట్రైన్ గార్డులు, సూపరింటెండ్లు, స్టేషన్ మాస్టర్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. రైళ్ళు, రైల్వే స్టేషన్లలో అత్యవసర వైద్య సేవలు కల్పించే అంశాన్ని పరిశీలించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులతో ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రయాణీకుల రైళ్ళతోపాటు రైల్వే స్టేషన్లలో అత్యవసర మందులతో కూడిన మెడికల్ బాక్సులను ఏర్పాటు చేయాలని, రైల్వే సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించడంలో శిక్షణ ఇవ్వాలని, రైలు ప్రయాణీకులలో ఎవరైనా డాక్టర్ అందుబాటులో ఉంటే వారి చేత లేదా సమీప రైల్వే స్టేషన్‌లో అస్వస్థతకు గురైన ప్రయాణీకునికి తక్షణ వైద్య సేవలు అందే సదుపాయం కల్పించాలని నిపుణుల సంఘం సిఫార్సు చేసినట్లు మంత్రి తెలిపారు. ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించే రైల్వే సిబ్బందికి ఎప్పటికప్పుడు రిఫ్రెషర్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే రైల్వే స్టేషన్‌కు సమీపాన ఉన్న ఆస్పత్రులు, అక్కడ పని చేసే వైద్యుల, వారి మొబైల్ నంబర్లతో కూడిన జాబితాను రైల్వే స్టేషన్లలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అస్వస్థతకు గురైన లేదా గాయపడిన ప్రయాణికుడిని ఆస్పత్రికి తరలించేందుకు రైల్వే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ ఆస్పత్రుల అంబులెన్స్ సర్వీసులను కూడా అందుబాటులో ఉంచినట్లు మంత్రి పేర్కొన్నారు.

## ధృవపత్రములు సిద్ధం చేసుకోవాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు హాజరైన విద్యార్థులు ధృవపత్రములు సిద్ధం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి యస్.డి.వి. రమణ తెలిపారు. తేది: 05-02- 2023న జరిగిన నేషనల్ మీన్స్-కం- మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షకు హాజరైన విద్యార్థులు తేది. 20-02-2023 లోపు ఖచ్చితంగా వారి కుల, ఆదాయ మరియు 7 వ తరగతి మార్కుల శాతం యొక్క ధృవీకరణ పత్రములు, అంగవైకల్యం ఉన్న విద్యార్థులు వైకల్యమును ధృవీకరించు పత్రము మొదలగునవి సిద్ధం చేసుకోవాలన్నారు. పత్రముల ధృవీకరణ కొరకు త్వరలో ప్రెస్ నోట్ ప్రభుత్వ పరీక్షల కార్యాలయం విడుదల చేసి కార్యాలయపు వెబ్సైటు నందు ఉంచడం జరుగుతుందన్నారు.విద్యార్థులు, తల్లి తండ్రులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెబ్సైటు ను గమనించుకొనవలెనని, క్వాలిఫై అయిన విద్యార్థుల యొక్క పత్రములను సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి వారు అడిగిన వెంటనే కార్యాలయమునకు హాల్ టికెట్ జిరాక్స్ కాపీతో సహా అన్ని పత్రములను గడువు తేదీ లోపు అందజేయవలెనని తెలిపారు. జిల్లా విద్యా శాఖాధికారి వారు ఇచ్చిన తేదీకి సర్టిఫికేట్ నకళ్లను అందజేయని విద్యార్థుల యొక్క వివరములు తుది జాబితా నుండి తొలగింపబడునని తెలియజేసారు. దీనికి తల్లి తండ్రులే బాధ్యత వహించవలెనన్నారు. ఈ పరీక్ష జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారి ద్వారా నడుపబడుతుంది. స్కీమ్ కు సంబంధించిన అన్ని వివరములు జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ, కొత్త ఢిల్లీ వారి వెబ్సైటు: లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కార్యాలయపు వెబ్సైటు లో అందుబాటులో ఉండును. తుది జాబితా విడుదల చేసిన తరువాత ఎట్టి పరిస్థితులలోనూ ఎటువంటి అభ్యర్థనలు (స్పందన, కోర్టు వ్యాజ్యములు, లోకాయుక్త వ్యాజ్యములు). గాని సీకరించబడవు. విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గడువు తేదీకు ముందుగానే సర్టిఫికేట్ లను సిద్ధం చేసుకుని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంనకు అందజేయవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేశారు.

## మిసిమి వ్యవస్థాపకులు ఆలపాటి రవీంద్రనాధ్ వర్ధంతి ఫిబ్రవరి 11)

ఆలపాటి రవీంద్రనాధ్ జ్యోతి, రేరాణి, సినిమా, మిసిమి పత్రికల స్థాపకులు.

వీరు గుంటూరు జిల్లా, అమృతలూరు మండలం గోవాడలో 1922, నవంబరు 4 న వెంకట్రామయ్య, అమ్మెమ్మలకు జన్మించారు . తను స్థాపించిన పత్రికల ద్వారా శాస్త్రీయ దృక్పథం, సెక్సు, ఎం.ఎన్.రాయ్ భావాలు ప్రచారం చేశారు. జి.వి. కృష్ణారావు రాసిన సునీధ నాటకాన్ని ఈయనకు అంకితం ఇచ్చారు. డిగ్రీలు లేకుండానే పాండిత్యం గడించి, ఆ పాండిత్యానికి సాంఘిక ప్రయోజనాన్ని చేకూర్చారు . ఈయనపై తాత దేవయ్య ప్రభావం పడింది. గోవాడ గ్రామం సందర్శించిన మహాత్మాగాంధీ ని రవీంద్రనాథ్ చూశారు. దేవయ్య ఆధ్వర్యంలో గోవాడలో హరిజనుల్ని గ్రామంలోని బావి నుంచి నీరు తోడుకోనిచ్చారు. గోవాడ సమీపంలోని కావూరులో గొల్లపూడి సీతారామశాస్త్రి వినయాశ్రమం, త్రిపురనేని రామస్వామి అవధానాలు, ఉపన్యాసాలు, రచనలు, తాపీ ధర్మారావుతో పరిచయం వంటి ప్రభావాలతో 1946లో తెనాలిలో జ్యోతి ప్రెస్ ప్రారంభించారు. 'ప్రెస్' లోనే చర్చలు జరిగేవి. జ్యోతి ప్రెస్ కళాకారులు, పండితులు, గాయకులు, నటులు, ఉపాధ్యాయులతో రాడికల్ హ్యూమనిస్టులకు, హేతువాదులకు, స్వతంత్ర ఆలోచనాపరులకు కేంద్రమైంది. భారతీయ చరిత్రను, సంస్కృతిని, తత్వాన్ని, బౌద్ధాన్ని, శాస్త్రీయ దృక్పథంతో చూడాలన్న' రాయ్ భావజాలంతో 'జ్యోతి' అనే పత్రికని, సెక్స్‌ని శాస్త్రీయంగా వివరించడానికి 'రేరాణి' పత్రికని ప్రయోగించారు. రవీంద్రనాథ్ ప్రోత్సాహంతో రావూరి భరద్వాజ, శారద, ఆలూరి భుజంగరావు, ఎం.ఎల్. నరసింహారావు, అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నెల్లూరి కేశవస్వామి... ఇలా ఎంతోమంది రచయితలు వచ్చారు. కుటుంబ నియంత్రణ సశాస్త్రీయమని, అది దేశానికి ఎంతో అవసరమని ప్రచురిస్తే అప్పటి ప్రభుత్వం ఆయన్ని ప్రాసిక్యూట్ చేసింది. సెక్స్ విజ్ఞానాన్ని శాస్త్రీయంగా ప్రచురిస్తూ ఫ్రాయిడ్, హేవలాక్, ఎల్లిస్, మెస్మర్, యూంగ్, యాడ్లర్ వంటి వారి సిద్ధాంతాలను తన 'రేరాణి' పత్రిక ద్వారా ఆయన పరిచయం చేశారు. తన పత్రికల ద్వారా బుద్ధుడి బోధనలకు విస్తృత ప్రచారం కల్పించారు. బూదరాజు రాధాకృష్ణ, తాళ్లూరి నాగేశ్వరరావు, సి.ధర్మారావు, రావూరి భరద్వాజ వంటి మిత్రులతో చర్చించి... ఆయన మిసిమిని 1990లో పక్షపత్రికగా ప్రారంభించారు. నాలుగు సంచికలు వచ్చాక దాన్ని మాసపత్రికగా మార్చారు. పురాణం సుబ్రహ్మణ్య శర్మ చేత 'మధురవాణి' ఇంటర్వ్యూలు రాయించారు. 'మేధావుల మెతకలు అనే సంపాదకీయం రాశారు.



1995లో కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1996, ఫిబ్రవరి 11 న హైదరాబాదులో మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# కేంద్ర, రాష్ట్ర సంస్థలను నెలకొల్పి జిల్లా ప్రాంత ప్రజలకు మరిన్ని మెరుగైనసేవలందించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల అధికారులకు తన లేఖల ద్వారా సిఫార్సు చేసి రిక్వెస్ట్ ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేసారు.జిల్లా కేంద్రంలో భారతీయ స్టేట్ బ్యాంక్ వారి రీజనల్ బిజినెస్స్ ఆఫీస్ నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులో ఉండేలా చూడమని స్టేట్ చీఫ్ జనరల్ ఎస్బిఐ, అమరావతి వారినీ తన సిఫార్సు లేక ద్వారా ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు.జిల్లా కేంద్రంలో ప్రసార భారతి వారి ఆల్ ఇండియా రేడియో సేవలు జిల్లాలో విస్తృతం చేయడం, లోకల్ ఎఫ్ఎం రేడియో కేంద్రమును ఏర్పాటు చేయాలని కేంద్ర డిప్యూటీ జనరల్ డైరెక్టర్, ప్రసార భారతి, బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, చెన్నై వారిని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు.జిల్లా కేంద్రంలో బ్రిటీష్ పాలనా కాలం నుంచి ప్రయాణికులకు విశేష సేవలను అందిస్తూ వస్తున్న రెండు రైల్వే స్టేషన్లో మీదుగా ప్రయాణిస్తున్న అన్ని 28 ఎక్స్ప్రెస్ రైళ్లను వేరు వేరు స్టేషన్లో ఆపడం కాకుండా ఇకపై పార్వతీపురం స్టేషన్లోనే అన్ని నిలుపుదల చేయాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే చీఫ్ ప్యాసింజర్స్ ట్రాన్స్పోర్టేషన్ మేనేజర్ కి సిఫార్సు ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేసారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పరిపాలన సౌలభ్యం కొరకు 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించడం జరుగుతుంది అని ప్రకటించడమే కాకుండా గత 2022 ఏప్రిల్ నెలలో అధికారికంగా ఆయా నూతన జిల్లాలను కూడా ఏర్పాటు చేసిన విశయం అందరికీ తెలిసినదే. ఇలా ఏర్పడిన నూతన జిల్లాల నుంచి ఉద్భవించిన పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంగా చేసుకుని అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందించాల్సిన బాధ్యతను గుర్తేరిగిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆయా కేంద్ర, రాష్ట్ర సంస్థలకు తన లేకల ద్వారా సిఫార్సు చేస్తూ సాధ్యమైనంత త్వరలో పార్వతీపురం జిల్లా కేంద్రంలో వాటిని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని, మరి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలు కలగలిపిన ఈ పార్వతీపురం జిల్లా వెనుకబాటు తనంలో ఉన్నందున ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కలదని అందుకు అన్ని వర్గాలు కలిసికట్టుగా ముందుకు వచ్చి మన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా అందుకు ఎమ్మెల్యే గారే ప్రధానంగా ముందుకు వచ్చి తన లేఖల ద్వారా సిఫార్సు చేయడం జరిగినది. వాటి వివరాలు ఇలా... జిల్లా కేంద్రంలో ప్రసార భారతి వారి ఆల్ ఇండియా రేడియో సేవలను జిల్లాలో విస్తృతం చేయడంతో పాటు లోకల్ ఎఫ్ఎం రేడియో కేంద్రమును ఏర్పాటు చేసి జిల్లా ప్రాంత ప్రజల సాంస్కృతిక కలలను, కళాకారులను ప్రోత్సహించి హరిజన, గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కేంద్ర డిప్యూటీ జనరల్ డైరెక్టర్, ప్రసార భారతి, బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, చెన్నై వారిని కోరుతూ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన లేక ద్వారా సిఫార్సు చేయడం జరిగినది. అలానే జిల్లా కేంద్రంలో మరో ప్రధాన బ్యాంకింగ్ రంగ సంస్థ అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ వారి రీజనల్ బిజినెస్స్ ఆఫీస్ ను ఈ ప్రాంత ప్రజలు సేవలు పొందేందుకు సుమారుగా 90 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సి వస్తుంది అని ఇప్పటికే విజయనగరంలో బిజినెస్ ఆఫీస్ ఉన్నందున బొబ్బిలి లో ఉన్న స్టేట్ బ్యాంక్ బిజినెస్ ఆఫీస్ ను పార్వతీపురం జిల్లా కేంద్రానికి తరలించాలి అని తద్వారా మరిన్ని సేవలు మా ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడమని స్టేట్ చీఫ్ జనరల్ ఎస్బిఐ, అమరావతి వారినీ తన సిఫార్సు లేక ద్వారా ఎమ్మెల్యే కోరడం జరిగినది.అదేవిధంగా జిల్లా కేంద్రంలో బ్రిటీష్ పాలనా కాలం 1908 నుంచి ఈ ప్రాంత ప్రయాణికులకు విశేష సేవలను అందిస్తూ వస్తున్న టౌన్ మరియు బెలగాం రెండు రైల్వే స్టేషన్లో మీదుగా ప్రయాణిస్తున్న అన్ని 28 ఎక్స్ప్రెస్ రైళ్లను వేరు వేరు స్టేషన్లో ఆపడం వలన ప్రయాణికులు కొంత మేర తికమకకు గిరి కావడంతో పాటుగా అసౌకార్యానికి లోనవుతున్నారు అని కావున ఇకపై అలా కాకుండా పార్వతీపురం స్టేషన్లోనే అన్ని ఎక్స్ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే చీఫ్ ప్యాసింజర్స్ ట్రాన్స్పోర్టేషన్ మేనేజర్, భువనేశ్వర్ జోన్ వారికి ఎమ్మెల్యే సిఫార్సు చేస్తూ రిక్వెస్ట్ చేయడం జరిగినది. మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా నూతనంగా ఏర్పాటు కాబడిన పార్వతీపురం మన్యం జిల్లాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సహకారంతో అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరం అయిన చర్యలు తీసుకోవడంలో బాగంగా పార్వతీపురం నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఎమ్మెల్యే గా తనపై పూర్తి బాధ్యత ఉన్నదని అందులో భాగంగానే తన వంతు సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని అని ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రతి ధాన్యపు గింజ కొంటానన్న హామీని అమలు చేయాలని రైతులంతా పోరాడాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ధాన్యపు గింజను కొంటామన్న హామీ ని అమలు చేయాలనీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యలమల సత్యన్నారాయణ డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్వతీ పురం మండలం లో సంగంవలస అనేక గ్రామాల్లో ప్రభుత్వం కొనుగోలు చేయని రాష్ట్ర ప్రభుత్వం, ప్రతి ధాన్యపు గింజ కొంటానని జగన్ హామీని అమలు చేయాలని రైతు, ప్రజా కవి సంఘాలు ధర్నా నిరసన ఆందోళన జిల్లా లో ప్రభుత్వం రైతులు ధాన్యం కొనేవరకు పోరాడలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యలమల సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు రెడ్డి వేణు, గిరిజసంఘ నాయకులు రావికోన సర్పంచ్ కె. రామస్వామి రైతు లు బడేఉమబాబు,బురిడీ రామమూర్తి, బడేతాతబాబు, ఉమా పాల్గొన్నారు.

# హెచ్. ఐ. వి, ఎయిడ్స్ బాధితులకు హేపటైటిస్ బి వ్యాక్సిన్ ఇవ్వాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** హెచ్. ఐ. వి/ఎయిడ్స్ బాదితులు అందరికీ హేపటైటిస్-బి వ్యాక్సిన్ అందేలా చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదనపు పథక సంచాలకులు డా. వై. కామేశ్వర ప్రసాద్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న హెచ్ఐవి సెంటీనల్ సర్విలియన్స్ సైటు (హెచ్ఐవి సర్వే) జరుగుతున్న విధానాన్ని పరిశీలించుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదనపు పథక సంచాలకులు డా. వై. కామేశ్వర ప్రసాద్, రాష్ట్ర కొ-ఆర్డినేటర్ డా. పి. రాజేంద్ర ప్రసాద్ గురు వారం జిల్లాకు విచ్చేశారు. పార్వతీపురం జిల్లా అసుపత్రిలో గల హెచ్ఐవి సెంటీనల్ సర్విలియన్స్ సైటు (హెచ్ఐవి సర్వే) సెంటర్ తనిఖీ చేసారు. సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అసుపత్రి ఏ. ఆర్. టి సెంటర్ లో నిర్వహిస్తున్న హేపటైటిస్-బి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఏ. ఆర్. టి సెంటర్ సిబ్బందికి దిశ నిర్దేశము చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బగాది. జగన్నాథ రావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డా. శ్యామ్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజీ, ఐ.సి.టి.సి మరియు ఏ. ఆర్. టి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవాలు చేయించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గర్భిణీ లు , బాలింతలు , శిశువులు మరియు కిశోర బాలికలకు ఆరోగ్యం , పోషకాహారం పై అవగాహన కల్పించి రక్తహీనత ను అధిగమించే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన 23 , 24 వార్డుల కు. చెందిన సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ఆరోగ్య పారిశుధ్యం ,పోషకాహార కమిటీ సమావేశానికి హాజరై ఆరోగ్యం , పోషకాహారం , పారిశుధ్యం అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ప్రసూతి సంరక్షణ , పోషణ , ఐరన్ , కాల్షియం మాత్రలు షెడ్యూల్ ప్రకారం వేయడం , ఆసుపత్రిలో ప్రసవాలు, తదుపరి బాలింతల ఆరోగ్య పర్యవేక్షణ , హెచ్ బి ఎన్ సి కిట్ల ను ఉపయోగించి నవజాత శిశువులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పర్యవేక్షణ చేయడం , షెడ్యూల్ ప్రకారం టీకా నిర్వహణ చేసి నివేదికలను రికార్డుల్లో నమోదు చేయడం , టీకా పడని పిల్లలను గుర్తించడం , 10 సం - 19 సం. మధ్య వయస్సు బాలికల్లో ఆరోగ్య పరీక్షలు , రక్తహీనత నివారణ , యుక్త వయస్సు వివాహాల పై, తద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం మరియు పరిసరాల పరిశుభ్రత , డ్రై డే కార్యక్రమాల నిర్వహణ అందులో లేవనెత్తిన సమస్యలు , పరిష్కారాలు మొదలైన అంశాలపై చర్చించారు. బాల్య వివాహాలు చేయడం చట్టారీత్యా నేరం.ఈ కార్యక్రమంలో డిపిఒ లీలారాణి , వార్డు సెక్రటరీ కిరణ్ , హెల్త్ సూపర్ వైజర్ పుష్ప , ఎ ఎన్ ఎమ్ విజయ , అంగన్వాడీ సిబ్బంది కృష్ణ కుమారి , గౌరీమణి, ఎన్ జి ఒ ఈశ్వరరావు, ఆశా కార్యకర్తలు శివాని , క్రిష్ణవేణి పాల్గొన్నారు.

# ఇస్రో ఖాతాలో మరో విజయం.. మూడు ఉపగ్రహాలను నింగిలో ప్రవేశపెట్టిన ఎస్ఎస్ఎల్వి-డి2 రాకెట్!



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఈ ఉదయం 9.18 గంటలకు ప్రయోగించిన ఎస్-ఎస్ఎల్వి-డి2 ప్రయోగం విజయవంతమైంది. నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ మూడు ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. దీంతో షార్లోని శాస్త్రవేత్తలు ఆనందంతో కేరింతలు కొట్టారు.

ఎస్ఎస్ఎల్వి-డి2 రాకెట్ 334 కిలోల బరువుండే మూడు రాకెట్లతో నింగిలోకి దూసుకెళ్లింది. ఇందులో రెండు దేశీయ ఉపగ్రహాలు కాగా, అమెరికాకు చెందిన ఓ ఉపగ్రహం ఉంది. వీటిని 450 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలో ప్రవేశపెట్టింది. తొలి ఉపగ్రహమైన ఈవోఎస్-07ను 785 సెకన్లకు, రెండోదైన జానుస్-1ను 880 సెకన్లకు, చివరిదైన ఆజాదీశాట్ను 900 సెకన్లకు వరుసగా కక్ష్యలో ప్రవేశపెట్టింది.

వీటిలోని ఈవోఎస్-07 ఉపగ్రహాన్ని ఇస్రో రూపొందించింది. దీని బరువు 156.3 కేజీలు. అలాగే, ఆజాదీశాట్-2 ఉపగ్రహాన్ని చెన్నై స్పేస్కిడ్జ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు రూపొందించారు. దీని బరువు 8.7 కేజీలు. ఇక, జానుస్-1ను అమెరికాకు చెందిన అంటారిస్ సంస్థ అభివృద్ధి చేసింది. దీని బరువు 11.5 కేజీలు. కాగా, ప్రయోగ ప్రారంభానికి ముందు ఈ తెల్లవారుజామున 2.48 గంటలకు కౌంట్డౌన్ మొదలైంది. 6.30 గంటలపాటు కౌంట్ డౌన్ కొనసాగిన అనంతరం రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది.

# నిబంధనలకు అనుగుణంగా ఆక్వా జోన్ పరిధి విస్తరణ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సమగ్ర సర్వే నిర్వహించి నాన్ ఆక్వా జోన్లోని ఆక్వా చెరువులను ఆక్వా జోన్లోకి చేర్చుతున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. కలెక్టరేట్ వివేకానందహాల్లో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన మత్స్య శాఖ జిల్లాస్థాయి కమిటీ (డీఎల్సీ) సమావేశం జరిగింది. కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి మత్స్య, వ్యవసాయ, ఇరిగేషన్, భూగర్భ జలాలు తదితర శాఖల అధికారులతో జిల్లాలో ఆక్వాజోన్కు సంబంధించిన అంశాలపై చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా కార్యకలాపాలు జరక్కుండా నివారించడం, పర్యావరణ హితమైన సుస్థిర ఆక్వా కల్చర్ను ప్రోత్సహించడం, ఆక్వా ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం, ఆక్వా కార్యకలాపాలు జరిగే ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధి తదితర లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం 2019లో ఆక్వా జోన్లను నోటిఫై చేసినట్లు తెలిపారు. కాకినాడ జిల్లాలో ప్రస్తుతం దాదాపు 16,700 ఎకరాల విస్తీర్ణం చెరువులు ఈ జోన్ కింద ఉన్నట్లు వెల్లడించారు. మళ్లీ సమగ్ర సర్వే నిర్వహించి ఆక్వా జోన్ గెజిట్లో పేర్కొన్న సర్వే నెంబర్లను అనుకొని ఉన్న, ఈ-ఫిష్ సర్వే డేటాలో ఉన్న మరో 2,422 ఎకరాల విస్తీర్ణంలోని ఆక్వా చెరువులను ఆక్వా జోన్లో పరిధిలోకి తీసుకొచ్చేందుకు జిల్లాస్థాయి కమిటీ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. గ్రామ సభలు ఆమోదించిన తర్వాత మండలస్థాయి కమిటీ సిఫార్సులను జిల్లాస్థాయి కమిటీ పరిశీలించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలను రాష్ట్రస్థాయి కమిటీకి పంపనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సమావేశంలో జిల్లా మత్స్య అధికారి పీవీ సత్యనారాయణ, సీఏఏ ప్రతినిధి ఎం.రామ్ప్రసాద్, ప్రగతిశీల మత్స్య రైతు సీహెచ్వీ సూర్యారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీకి వెన్నుముకగా నిలిచి పార్టీని బలోపేతం చేసే దిశగా సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు మరింత కృషి చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పురపాలక సంఘం వార్డు సచివాలయంల కన్వీనర్లు, నాయకులకు దిశా నిర్దేశనం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతిపురం పురపాలక సంఘం ప్రజా ప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లతో శుక్రవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించి మన పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్ల కాలంలో 95 శాతం పైబడి హామీలను నెరవేర్చడం జరిగిందని, ప్రతి కుటుంబానికి కనీసం ఏదో ఒక పథకం ద్వారా అయినా లబ్ధి చేకూర్చడం జరిగిందని కొన్ని కుటుంబాలకు అయితే లక్షల రూపాయల్లో ఆర్థిక సహాయం చేసి వారి జీవన స్థితిగతులను మార్చగలిగిన ప్రభుత్వం మనదన్నారు. కాబట్టి మన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథలు అంతా కలిసి మన పురపాలక సంఘంలో పార్టీనీ మరింత బలోపేతం చేయడంపై ప్రతీ ఒక్కరూ దృష్టి సాధించాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా మనపై ఉందని అందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే దిశనిర్దేశం చేశారు. మరీ ముఖ్యంగా ఇటీవల మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిమన ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గాను సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు వ్యవస్థను తీసుకువచ్చి ఇటు ప్రభుత్వాన్ని అటు పార్టీని ప్రజలకు చేరువచేసి వచ్చే 2024 ఎన్నికలలో పూర్తిస్థాయిలో విజయం సాధించేందుకుగాను క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మీరందరినీ నియామకం చేయడం జరిగిందని కావున సచివాలయం కన్వీనర్లు గృహ సారథులతో కలిసి వాలంటీర్ల సహాయంతో ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మన ప్రభుత్వం చేసిన సహాయ సహకారాలను పథకాలను అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో తెలియచేసి వారి దీవెనలు పొంది వచ్చే ఎన్నికల్లో వారందరి మద్దతు పార్టీకి ఉండేలా చూడవలసిన బాధ్యత మీపై కలదని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇండుపూరు గుణేశ్వర రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జే సి ఎస్ కన్వీనర్ గొర్లె మాధవరావు, ఏఎంసి వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, 30 వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వార్డు సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'వివేకా హత్యకేసులో పాత్రధారులెవ్వరు ? సూత్రదారులెవ్వరు?'



**అమరావతి:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి ఏళ్లకేళ్లు గడుస్తున్నా.. అసలు ఆ రోజు ఏం జరిగిందనే విష యంలో మాత్రం ఇప్పటికీ స్పష్టత లేదు. ఈ హత్య కేసును తెలంగాణ పోలీసు లకు అప్పగించిన తరువాత మాత్రం డొంకను కదిలించే యత్నం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఎంపీ అవినాష్ రెడ్డిని సీబీఐ విచారించడం.. ఆ విచార ణలో కీలక విషయాలు బయటకు రావడం వంటివి జరుగుతున్నాయి. ఈ విచారణ తర్వాత ఏపీ సీఎం వైఎస్ జగన్ సతీమణి భారతీ రెడ్డి పేరు బాగా హైలైట్ అవుతోంది. ఆమె పర్సనల్ సెక్రటరీ నవీన్ కూడా బాగా హైలైట్ అవుతున్నాడు. అయితే తాజాగా టీడీపీ ఓ బుక్ను రిలీజ్ చేసింది. ఆ బుక్లో ఈ కేసుకు సంబంధించిన కీలక విషయాలన్నింటినీ టచ్ చేసింది. 'వివేకానంద రెడ్డి హత్యకేసులో పాత్రధారులెవ్వరు ? సూత్రదారులెవ్వరు' అనే వివరాలతో పుస్తకం రూపకల్పన జరిగింది.

వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి జగనాసుర రక్త చరిత్ర పేరిట ఓ పుస్తకాన్ని టీడీపీ విడుదల చేసింది. వివేకా హత్యలో వేళ్లన్నీ జగన్ రెడ్డి - భారతీరెడ్డి కుటుంబం వైపే చూపిస్తున్నాయని పుస్తకంలో వెల్లడించారు. 'జగన్ రెడ్డి నరహంతక పాలనకు చరమ గీతం పాడుదాం- ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో పుస్తకాన్ని టీడీపీ విడుదల చేసింది. తాడేపల్లి ప్యాలెస్ అండ లేకుండా ఇన్ని నేరాలు.. ఘోరాలు సాధ్యం కాదని పుస్తకంలో పేర్కొన్నారు. వివేకా హత్య జరిగిన వేకువ జామున 3 గంటల సమయంలో జరిగిందని.. ఆ సమయంలోనే నవీన్ ఫోన్ ద్వారా భారతీరెడ్డితో, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి ఫోన్ ద్వారా జగన్రెడ్డి మాట్లాడానని సీబీఐకి అవినాష్ రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ వివరాలను పుస్తకంలో టీడీపీ పేర్కొంది. సీబీఐ చార్జిషీట్, వివేకా కుమార్తె సునీత అఫిడవిట్స్, వైయస్ కుటుంబసభ్యుల వాంగ్మూలాలు, అప్రూవర్ దస్తగిరి వాంగ్మూలం తదితర అంశాలతో పుస్తకాన్ని రూపొందించారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో అచ్చెన్నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామా నాయుడు, నక్కా ఆనంద్ బాబు, బోండా ఉమ తదితర నేతలు పుస్తకాన్ని విడుదల చేశారు.

# ఏ.ఎన్.ఎం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వైద్య శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్ల గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురు వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలు, రక్త హీనత ఉన్న చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పక్కాగా సేవలు అందాలని, వాలంటీర్లు,గ్రామ సచివాలయం సిబ్బంది సేవలు ఉపయోగించుకోవాలని ఆయన చెప్పారు. బాల్య వివాహాలు అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్. కృష్ణా జి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వాంద్రంగి చిట్టి బాబు, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి టి. జగన్మోహన రావు, సర్వే ఇన్స్పెక్టర్ వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# బీఐఎస్ ఆమోదం లేని బొమ్మల తయారీపై చర్యలు

**న్యూఢిల్లీ:** బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) ఆమోదం లేకుండా బొమ్మలు తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు శుక్రవారం రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు వినియోగదారుల వ్యవహారాల సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి చెప్పారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్న బీఐఎస్ మార్క్ లేని బొమ్మలు పిల్లల ఆరోగ్యానికి ఎలాంటి చేటు కలిగిస్తున్నవో ప్రభుత్వం మదింపు చేస్తోందా అన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ బీఐఎస్ ఆమోదం లేకుండా బొమ్మలు తయారు చేస్తున్న వారిపై తరచుగా దాడులు నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# డయాబెటిక్స్ బ్రేక్‌ఫాస్ట్‌లో ఇవి తింటే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..!



డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. దాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి, పూర్తిగా నయంకాదు. జీవితాంతం షుగర్ వ్యాధితో ప్రయాణం చేయాల్సిందే. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, మూత్రపిండాల సమస్యలు, కంటి సమస్యలు, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకుని రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మెడిసిన్ మిస్ కాకుండా వేసుకోవడం, పోషకాహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, మంచి లైఫ్‌స్టైల్ ఫాలో అయితే.. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. షుగర్ పేషెంట్స్ ముఖంగా.. వారు తీసుకునే ఆహారం, పానీయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది. డయాబెటిక్స్ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి ఎలాంటి డైట్ తీసుకోవాలని గందరగోళానికి గురవుతూ ఉంటారు. షుగర్ పేషెంట్స్‌కు బ్రేక్‌ఫాస్ట్ చాలా ముఖ్యం. ఇది రోజులో మీరు తీసుకునే మొదటి భోజనం.. ఇది రోజుంతా మీ బ్లడ్ షుగర్ ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ మీ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచి, డయాబెటిస్ లక్షణాలను నియంత్రించడానికి సహాయపడే బ్రేక్‌ఫాస్ట్ మెనూ మనతో పంచుకున్నారు.

**అవిసె గింజలు, ఫ్రూట్ స్మూతీ ..**

ఈ స్పెషల్ స్మూతీ కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది. ఉదయం మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఇది తీసుకుంటే.. రోజంతా బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది.

**ఇలా తయారుచేసుకోండి..**

స్ట్రాబెర్రీ, అరటిపండు, కివీ ముక్కలు - 1 కప్పు,

నానబెట్టిన అవిసెగింజలు - 2 టేబుల్ స్పూన్లలో ఫ్యాట్ సోయా పాలు - 1 కప్పు.

పేర్కొన్న పదార్థాలన్నీ మిక్స్ చేయండి. మీకు నచ్చితే.. స్మూతీలో పెరుగు కూడా యాడ్ చేసుకోండి.

**రాగి ఊతప్పం..**

రాగులు షుగర్ పేషెంట్స్‌కు ఎంతగానో మేలు చేస్తాయి. రాగులలో ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. రాగులు మీ బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకుంటే.. ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. కడుపును నిండుగా ఉంచుతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్ ఉంచుకోవడానికి సహాయపడుతుంది. రాగులలో ప్రొటీన్, క్యాల్షియం, విటమిన్ డి, ఐరన్ మెండుగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి.

**రాగి ఊతప్పం ఇలా తయారు చేసుకోండి..**

రాగి పిండి - 1 కప్పు, క్యారెట్ తురుము 25 గ్రా, ఉల్లిపాయ 1, నెయ్యి 1 టీస్పూన్, ఉప్పు రుచికోసం, జీలకర్ర - తగినంత, కరివేపాకు - రెండు రెబ్బలు, అల్లం ముక్కలు - 1 టీ స్పూన్.

రాగి పిండిలో క్యారెట్ తురము, ఉల్లిపాయ ముక్కలు, జీలకర్ర, కరివేపాకు, అల్లముక్కలు, ఉప్పు వేసి.. నీటిలో థిక్ బ్యాటర్‌లా కలపండి. ప్యాన్ వేడి చేసి, దానిపై నెయ్యి వేసి ఈ బ్యాటర్‌ను ఊతప్పంలా వేయండి. దానిపై మూత పెట్టింటి. మంట సిమ్‌లో ఉండాలి. ఐదు నిమిషాలు ఆగిన తర్వాత, దీన్ని తిప్పి రెండోవైపు కాల్చండి. రెండో వైపు కాలిన తర్వాత.. ప్లేట్‌లోకి తీసుకుని టేస్టీ.. టేస్టీ రాగి ఊతప్పం ఎంజాయ్ చేయండి.

**శనగపిండి అట్టు..**

శనగపిండి షుగర్ పేషెంట్స్‌కు ఎంతో మంచిది. దీనిలో ఫైబర్, ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలోకి గ్లూకోజ్ నమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. దీనిలో విటమిన్ సి,బి6,ఫోలేట్,నియాసిన్, థైమీన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. శనగపిండి మన డైట్‌లో చేర్చుకుంటే.. గుండె జబ్బులు దూరం అవుతాయి.. బీపీని అదుపులో ఉంచుతుంది. కాల్షియం, మెగ్నిషియం ఎముకలు, కండరాల వృద్ధికి తోడ్పడుతాయి.

**ఇలా తయారు చేసుకోండి..**

శనగపిండి - ఒక కప్పు, బియ్యం పిండి- పావు కప్పు, ఉప్పు- తగినంత, జీలకర్ర - అర టీ స్పూన్, అల్లం పచ్చిమిర్చి పేస్ట్ - ఒక టేబుల్ స్పూన్, క్యారెట్ తురుము - అర కప్పు, చిన్నగా తరిగిన ఉల్లిపాయ - 1.

ఇవన్నీ మిక్స్ చేసుకుని నీటితో దోశ పిండిలా మిక్స్ చేసుకోవాలి. ఆ తర్వాత స్టౌవ్ మీద ప్యాన్ పెట్టి.. దోశలా వేసుకోండి. దాని మీద కొంచెం ఆయిల్ వేయండి. ఒకవైపు కాలిన తర్వత, మరోవైపుకు తిప్పి మళ్లీ కాల్చండి. ఇలా రెండు వైపులా కాల్చుకున్న తర్వాత ప్లేట్‌లోకి తీసుకోండి.

**వెజిటెబుల్ ఆమ్లెట్..**

గుడ్డులోని పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మనకు తెలుసు. గుడ్డు షుగర్ పేషెంట్స్‌కు మంచిదని నిపుణులు చెబుతున్నారు. సిడ్నీ యూనివర్సిటీ' పరిశోధకులు జరిపిన అధ్యయనం ప్రకారం గుడ్డు డయాబెటిక్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది. ఏడాదిపాటు వారానికి 12 గుడ్లు చొప్పున తింటే డయాబెటీస్, టైప్-2 డయాబెటీస్ బాధితులకు గుండె జబ్బుల ముప్పు ఉండదట.

**వెజిటెబుల్ ఆమ్లెట్ ఇలా తయారు చేసుకోండి..**

చిన్న ఉల్లిపాయ - 1, చిన్న క్యాప్సికమ్ - 1, గుడ్లు - 2, పాలు - టేబుల్ స్పూన్లు, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి - 2.

స్టౌవ్ మీద నాన్‌స్టిక్ ప్యాన్ వేడి చేసి.. దానిపై 1 టేబుల్ స్పూన్ బటర్ వేసుకుని కరిగించండి. ఉల్లిపాయలు, క్యాప్సికమ్ ముక్కలు వేసి 4-5 నిమిషాలు వేయించండి. దానిపై కొంచెం ఉప్పు వేసి ఒకసారి తిప్పి.. గిన్నెలోకి తీసుకోండి. వీటిలో పాలు, ఉప్పు, పచ్చిమిచ్చి ముక్కలు వేసి బీట్ చేయండి. ప్యాన్ మీద 1 టేబుల్ స్పూన్ నూనె వేసి ఈ మిక్స్‌ను వేయండి. రెండు నిమిషాలు కాల్చిన తర్వాత.. ఆమ్లెట్ తిప్పి రెండో వైపుకు టర్న్ చేయండి.

# నిలబడినప్పుడు కాళ్లలో నొప్పితో పాటు ఈ సమస్య కనిపిస్తుందా..



పాదాల్లోని సిరల్లో అవరోధాలు ఏర్పడి చెడురక్తం నిలిచిపోతుంది. దీంతో అవి మెలికలు తిరిగి ఉబ్బుతాయి. దీనినే వేరికోస్ వెయిన్స్ అంటారు. దీని వల్ల చాలా సార్లు నొప్పిగా ఉంటుంది. సరిగ్గా నిలబడలేరు. నిలబడినప్పుడు చాలా నొప్పిగా ఉంటుంది. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. ఇతర శరీర భాగాల విషయాల్లో ఎలా ఉన్నప్పటికీ, కాళ్ళ విషయానికొస్తే ఎక్కువగా నిలబడి అదే పనిగా పనిచేసే ట్రాఫిక్ పోలీసులు, బస్ కండక్టర్స్, వేరే పనులు ఎక్కువగా నిల్చుని చేసే వారికి రక్తప్రసరణ ఆలస్యమై ఈ సమస్య వస్తుంది.

**కారణాలు..** కాలి రక్తనాళాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడడం, మోకాలి కింద ఉండే రక్తనాళాలు దెబ్బతినడం, బలహీనమవ్వడం, రక్తనాళాల్లో రక్తాన్ని కిందికి పోకుండా నిలిపే కవాటాలు బలహీనమవ్వడం వల్ల గుండెకి రక్తసరఫరా సాగదు. దీంతో మోకాలి కింది రక్తనాళాలు ఉబ్బి, నీలం, ఎరుపు రంగులో మారతాయి.

ఎక్కువ సేపు నిల్చోడంతో పాటు గర్భం దాల్చడం, హార్మోన్ల ప్రభావం కూడా రక్తప్రసరణని ఆలస్యమయ్యేలా చేస్తుంది. ఈ సమస్య సాధారణంగా అన్ని భాగాల్లోనూ రావొచ్చు. అయితే, మోకాలి నుండి కింది పాదాలకు వచ్చిన సమస్యనే వేరికోస్ వెయిన్స్ అంటారు.

**వయస్సు పెరగడం..** వేరికోస్ వెయిన్స్‌కి వయస్సు పెరగడం కూడా ఒక కారణం. సాధారణంగా వృద్ధాప్యం కారణంగా ఎక్కువగా ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. 50, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు, ఎక్కువ బరువు ఉన్నవారికి ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వయసు పెరిగాక ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

**నిల్చుని పని ఎక్కువగా చేసేవారికి..** ముందుగా చెప్పుకున్నట్లు కొన్ని జాబ్స్ చేసేవారు.. జాబ్‌లో భాగంగా ఎక్కువగా నిల్చుని ఉంటారు. అదేపనిగా నిల్చుని ఉండడం వల్ల రక్తప్రసరణ ఆలస్యమై ఇలా కాలి పిక్కల్లోని సిరలు వాపు వచ్చి రంగు మారి ఉబ్బినట్లుగా ఉంటాయి. ఈ ప్రాంతంలో ఎక్కువగా నొప్పి, దురద, మంటలా అనిపిస్తుంది. కూర్చుని నిల్చున్నప్పుడు సమస్య పెరుగుతుంది.

**మాయో క్లినిక్ ప్రకారం..** ఇలా సిరలకు సమస్య రావడాన్ని ట్విస్టెడ్, ఎన్‌లార్జ్ వెయిన్స్ అంటారు. ఇది చర్మాన్ని వాపు వచ్చి పెద్దగా అయ్యేలా చూస్తుంది. ఇది అంతగా ప్రాణాంతకమైనది కానప్పటికీ, అవి నొప్పి, ఇబ్బందిని కలిగిస్తాయి. కొన్నిసార్లు చర్మానికి దగ్గరగా ఉన్న సిరలు పగిలిపోతాయి. ఇది చిన్నగా అనిపించినా కచ్చితంగా డాక్టర్స్‌ని సంప్రదించాలని హెల్త్ బాడీ చెబుతోంది.

**టెస్టులు ఏం అవసరం..** వెరికోస్ వెయిన్స్ నిర్ధారణ కోసం అల్ట్రాసౌండ్, సీటీ, ఎమ్ఆర్ఐ వంటి టెస్టులు చేస్తారు. మొదటగా డాక్టర్ దగ్గరికి వెళ్ళినప్పుడు వారు మిమ్మల్ని పరీక్షించి ఎలాంటి అవసరమో.. వచ్చింది ఏ సమస్యో గమనించి దానికి తగ్గట్లుగా టెస్టులు, ట్రీట్‌మెంట్ సూచిస్తారు.

**ట్రీట్‌మెంట్..** పరిస్థితి తీవ్రంగా మారి నొప్పిగా ఉన్నప్పుడు సర్జరీ అవసరం పడుతుంది. ఇందులో దెబ్బతిన్న రక్తనాళాలను తొగిస్తారు. దీనినే వీన్ లైగేషన్ అండ్ స్ట్రిప్పింగ్ అంటారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..** సాధారణంగా ఈ సమస్య ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. వర్కౌట్ చేయడం, కూర్చుని, పుడుకున్నప్పుడు కాళ్ళను పైకి లేపడం, మెత్తగా ఉన్న చెప్పులను వాడడం వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని తగ్గించేందుకు డాక్టర్స్ సూచించిన కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

# రోజుకు 5 నుండి 7 బాదాంలు తింటే చాలు, డయాబెటిస్, హార్ట్ సమస్యలు అదుపులో ఉంటాయి



కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటే, గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది, కానీ దిగజారుతున్న జీవనశైలి కారణంగా, చాలా మంది వ్యక్తుల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది, ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అయితే, కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. కొలెస్ట్రాల్ నియంత్రణకు రోజు వారి వ్యాయామంతో పాటు ఆహారం కూడా ముఖ్యం. రెగ్యులర్ ఆహారాలతో పాటు డ్రై ఫ్రూట్స్ ను కూడా చేర్చుకోవాలి.

డ్రై ఫ్రూట్స్ అంటే అందరికీ ఇష్టమే. డ్రై ఫ్రూట్స్ లో జీడిపప్పు, పిస్తా, బాదం, ఎండు ద్రాక్ష, అంజీర, ఖర్జూరం వంటి డ్రై ఫ్రూట్స్ తింటే రుచిగానూ, ఆరోగ్యానికి మంచిది. ప్రతి డ్రై ఫ్రూట్‌కి దాని స్వంత ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే బాదం అనేది చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ఇష్టపడే డ్రై ఫ్రూట్. దీన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు. వీటిని చిన్న పిల్లల నుండి పెద్దల వరకూ ఎవరైనా తినవచ్చు. అయితే కొలెస్ట్రాల్ తగ్గించుకోవడనికి బాదం బాగా ఉపయోగపడతాయి.

బాదంలో ఉండే న్యూట్రీషియన్ వాల్యూస్ బాదంలో శరీరానికి మేలు చేసే అన్ని పోషకాలు ఉంటాయి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బాదంలో ఫైబర్, ప్రొటీన్, కొవ్వు, విటమిన్ ఇ, మాంగనీస్, మెగ్నీషియం ఉంటాయి. ఇది ప్రోటీన్, ఐరన్, రాగి, భాస్వరం మరియు విటమిన్ %బీ%2కు ఇది మంచి మూలం. ఢిల్లీలోని ఎయిమ్స్‌లోని న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక షెరావత్ బాదం తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చెప్పారు.

బాదాంను వివిధ రకాలుగా వినియోగించవచ్చు బాదంపప్పును అనేక రకాలుగా తినవచ్చు, బాదంపప్పును పచ్చిగా, కాల్చి, నానబెట్టి లేదా తీపి లేదా రుచికరమైన వంటలలో కలుపుతారు. అయితే, బాదం పౌడర్, బాదం నూనె, బాదం వెన్న మరియు బాదం పాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

మొత్తం మీద, మీరు బాదంపప్పును ఏ విధంగా తింటే అది మీకు మేలు చేస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి బాదంపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. యాంటీఆక్సిడెంట్లు రక్తంలో ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా రక్షించడంలో సహాయపడతాయి, ఇది మీ కణాలలోని అణువులను దెబ్బతీస్తుంది మరియు వాపు, వృద్ధాప్యం మరియు క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీస్తుంది.

రోజుకు 5-7 బాదాంలను చేర్చుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది మధుమేహ వ్యాధిగ్రస్తులకు బాదం చాలా మేలు చేస్తుంది. దీనితో పాటు, ప్రీ-డయాబెటిక్ దశలోనే రక్తంలో చక్కెరను మెరుగుపరచడం ద్వారా డయాబెటిస్‌ను నివారించవచ్చు. బాదంలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి కానీ ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. అందుకే డయాబెటిక్ రోగులకు బాదం మంచి ఎంపిక. ముఖ్యంగా, ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది మరియు ఈ పోషకం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అంతే కాదు, ఈ పదార్థం ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది.

రక్తపోటును నియంత్రిస్తుంది బాదంలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది, ఇది రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడే పోషకం. అధిక రక్తపోటు గుండెపోటు, స్ట్రోక్ మరియు మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. మెగ్నీషియం లోపాన్ని సరిదిద్దడం వల్ల రక్తపోటు గణనీయంగా తగ్గుతుందని నిపుణులు అంటున్నారు.

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. బాదంపప్పును క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంటే ఈ డ్రై ఫ్రూట్ తీసుకోవడం ద్వారా మీ గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చు. బాదం రక్తంలో ఎల్‌డిఎల్‌ను సమర్థవంతంగా తగ్గిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే గుండెపోటు మరియు స్ట్రోక్‌లకు దారి తీస్తుంది.

బరువు కూడా తగ్గిస్తుంది బాదంలో ప్రోటీన్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతాయి మరియు ఇతర అనారోగ్యకరమైన ఆహారాన్ని తినకుండా నిరోధిస్తాయి. అలాగే బాదం పప్పులను తినడం వల్ల జీవక్రియలు వేగవంతం అవుతాయి మరియు శరీరంలోని కొవ్వు వేగంగా కరిగిపోతుంది. బాదంపప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది, ఇది మీ మెదడు శక్తిని పెంచుతుంది.

విటమిన్-ఇ గుండె జబ్బులు, క్యాన్సర్ మరియు అల్జీమర్స్ తగ్గిస్తుంది విటమిన్-ఇ కొవ్వులో కరిగే యాంటీఆక్సిడెంట్లకు చెందినది. ఈ యాంటీఆక్సిడెంట్లు మీ శరీరంలోని కణ త్వచాలలో నిర్మించబడతాయి మరియు ఆక్సీకరణ ఒత్తిడి నుండి కణాలను రక్షిస్తాయి. కేవలం ఒక ఔన్స్ బాదంపప్పు మీ రోజువారీ విటమిన్ ఇలో 37% అందిస్తుంది. విటమిన్-ఇ తీసుకోవడం గుండె జబ్బులు, క్యాన్సర్ మరియు అల్జీమర్స్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తుంచుకోండి.

# ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందాలన్నా మీ ఆయుష్షు పెరగాలన్నా వీటిని రాత్రి నానబెట్టి, ఉదయం తినండి



ప్రతి ఒక్కరికీ రోజులో ఆహారం ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. అయితే మనం చేసే చిన్ని చిన్న మార్పులు మీ మొత్తం ఆరోగ్యంలో పెద్ద మార్పులను కలిగిస్తాయి. రోజును హెల్తీగా ప్రారంభించడానికి సరైన పోషకాహారం చాలా ముఖ్యం. మంచి ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయం బ్రేక్ ఫాస్ట్ తినకుంటే అది కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఉదాహరణకు, ఐరన్, ఫోలేట్ మరియు విటమిన్లు %దీ%12 మరియు విటమిన్ %ూ% లేకపోవడం రక్తహీనతకు దారితీస్తుంది. విటమిన్ డి లోపం రక్తంలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయి. కళ్ళకు సంబంధించి రికెట్స్ వ్యాధి మరియు బలహీనమైన ఎముకలకు దారితీస్తుంది.

మన రెగ్యులర్ డైట్ లో డ్రై ఫ్రూట్స్ చేర్చడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాదం, జీడిపప్పు, పిస్తా, వాల్‌నట్ మరియు వేరుశెనగ వంటి గింజలు బి-విటమిన్‌లు, ఫోలేట్ మరియు విటమిన్ ఇ, ప్రోటీన్లకు మంచి మూలాధారాలు. ఇవి హెల్తీ ఫుడ్ లిస్ట్ లో టాప్ లో ఉన్నాయి. చూడటానికి చిన్నవే అయినా వీటిని రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.అయితే వీటిని ఎలా తింటే మొత్తం ఆరోగ్య ప్రయోజనాలు పొందుతాం అనే విషయం చాలా మందికి తెలియదు.

ఎండు ఫలాలను నీటిలో నానబెట్టడం వల్ల శరీరానికి అవసరం అయ్యే పోషకాలు పూర్తిగా పొందుతారని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. డ్రైఫ్రూట్స్ ను రాత్రి నీళ్ళలో నానబెట్టడం వల్ల అజీర్ణానికి కారణమయ్యే ఫైటిక్ యాసిడ్‌ను తొలగించబడుతుంది. దాంతో జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది, ఇంకా వాటి రుచి పెరుగుతుంది , తినడానికి సాఫ్ట్ గా ఉంటాయి. ఇక ఆరోగ్య పరంగా రాత్రిపూట నానబెట్టిన గింజలను సూక్ష్మపోషకాల లోపం మరియు దీర్ఘకాలిక లేదా పునరావృతమయ్యే ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది.

ఎండు ద్రాక్ష: ఋతు నొప్పి మరియు సక్రమంగా లేని పీరియడ్స్ కోసం, రాత్రిపూట 6-8 ఎండుద్రాక్ష మరియు 2 కుంకుమపువ్వు నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినండి.

నల్ల ద్రాక్ష జుట్టు రాలడం నివారించడానికి , జుట్టును ఆరోగ్యంగా మరియు రోగనిరోధక సంబంధిత సమస్యల కోసం, నల్ల ద్రాక్షను రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినండి. ఇది మీకు అనేక అపారమైన ప్రయోజనాలను అందిస్తుంది.

ఎండు ఖర్జూరం: ఎండు ఖర్జూరం పోషకాల నిధి. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. రాత్రిపూట నీటిలో నానబెట్టిన అదే పొడి ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది మరియు మీ జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. ఇందులో నానబెట్టిన ఎండు ఖర్జూరాలను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల బరువు తగ్గుతారు.

వాల్‌నట్‌లు వాల్ నట్స్ చూడటానికి బ్రెయిన్ టైప్ లోనే ఉంటుంది. అందుకే ఇవి మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించి, శక్తి, జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత పెంచుతుంది. అందుకు మీరు చేయాల్సింది. రెండు వాల్ నట్స్ ను రాత్రంతా నీళ్ళలో నానబెట్టి, ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో తినాలి

పెసెలు ఆరోగ్యకరమైన చర్మం, జుట్టు మరియు కండరాల ఆరోగ్య కోసం పెసెలు బాగా పనిచేస్తాయి. కాబట్టి రాత్రి నీళ్ళలో రెండు స్పూన్ల పెసలు నానబెట్టి ఉదయాన్నే తినండి.

అంజూర నిత్యం ఎదుర్కొనే సమస్యల్లో మలబద్ధకం ఒకటి. దీన్ని నుండి ఉపశమనం పొందడానికి 2 అంజూరాలను రాత్రి నీళ్ళలో నాబెట్టి ఉదయం పరగడుపున తింటే మీ పేగు ఆరోగ్యానికి అద్భుతాలు చేస్తాయి. ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులకు మలబద్ధకం నుంచి ఉపశమనం పొందేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

డ్రై ఫ్రూట్స్ ఎలా నానబెట్టి తీసుకోవాలి? ముందుగా మీకు కావల్సినన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలి. వాటిని ఒక బౌల్లోని నీటిలో వేసి బాగా కడగాలి తర్వాత మరో బౌల్లో శుభ్రమైన త్రాగునీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే నీరు వడగట్టి, గింజలు తినాలి. తర్వాత ఆ నీటిని కూడా తాగాలి, వాల్‌నట్‌లు/అత్తి పండ్లను నేరుగా తినవచ్చు లేదా నీటిలో నానబెట్టి తినొచ్చు. సముద్రపు పాచి 6-8 గంటలు మొలకెత్తడానికి అనుమతించండి (ఒక జల్లెడ లేదా గుడ్డతో కప్పండి). ఆవిరిలో ఉడికించి సలాడ్‌తో తింటారు.

# గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు కేంద్ర మంత్రులను ఆహ్వానించిన మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వచ్చేనెల మూడు,నాలుగు తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు హాజరు కావలసిందిగా పలువురు కేంద్ర మంత్రులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సంబంధిత శాఖ అధికారులు ఆహ్వానించారు. గురువారం ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర మంత్రుల బృందం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ను, కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కరి, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవియా, పోర్ట్స్ అండ్ షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ ను కలిసి గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు. మంత్రులు అమర్నాథ్, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ద్వారా 13రంగాలలో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ఈ 13 రంగాలకు సంబంధించిన కేంద్ర మంత్రులను సదస్సుకు ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థిక ప్రగతి ఊపదుకుంటుందని, అంతేకాకుండా ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్ముతున్నారని అమర్నాథ్ తెలియజేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఎంఎస్ఎమ్ఈలు బలపడుతున్నాయని ఆయన చెబుతూ కేంద్ర ప్రభుత్వం ఏపీకి బల్క్ డ్రగ్ పార్క్ ను మంజూరు చేసిందని, దక్షిణ భారతదేశంలో ఇది పెద్ద బల్క్ డ్రగ్ పార్క్ కాబోతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తో ఇప్పటికే సత్సంబంధాలు కలిగి ఉన్న రాష్ట్రాలు, దేశాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సులో పాల్గొనేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనబరిచారని, మరింత మంది



పారిశ్రామిక దిగ్గజాలు సదస్సుకు హాజరయ్యే అవకాశం ఉందని అమర్నాథ్ చెప్పారు. ఈ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తును మార్చివేస్తుందని చెప్పారు. విశాఖ కాస్మోపాలిటీ సిటీ అని, ఇక్కడ మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని అమర్నాథ్ చెప్పారు. ఈ సదస్సు ద్వారా వచ్చే పెట్టుబడులు వాస్తవికతకు దగ్గరగా ఉంటాయని, అలాగే ఈ సదస్సులోనే పలు కంపెనీల ఏర్పాటుకు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని ఆయన చెప్పారు. దేశంలో ఉన్న కారిడార్స్ లో మూడు కారిడార్లు ఏపీ నుంచి వెళుతున్నాయని, రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను త్వరితగతిన ఏర్పాటు చేస్తున్నామని దీంతో ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమలకు గేట్ వే గా మారబోతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని సముద్ర తీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఆదాయ వనరులను పెంచుకుంటామని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు.

## ప్రణాళిక విభాగ స్పందన" లో 7 ఫిర్యాదులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిద జోన్ల లో ఉన్న "పట్టణ ప్రణాళిక విభాగం స్పందన" లో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్ ఫిర్యాదులను జివిఎంసి ప్రధాన కార్యాలయంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ "పట్టణ ప్రణాళిక విభాగం స్పందన" కార్యక్రమంలో మూడవ జోన్-1, నాలుగవ జోన్-2, ఐదువ జోన్-1, ఆరవ జోన్-2, ఎనిమిదవ జోన్-1, మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 81878 97569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్య రత్నకుమార్, నరేంద్ర నాథ్ రెడ్డి, కె పద్మజ, ఎసిపి లు, టిపిఓ, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రంగుల పిచ్చి పరాకాష్టకు చేరింది

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలుగుదేశం ప్రభుత్వం వృథాగా ఖర్చులు చేస్తుందని ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విశాఖపట్నం లో లోకేష్ మంచినీళ్లకు 25 లక్షల ఖర్చు చేశారని అబద్ధాలతో అభూత కల్పనలతో ప్రచారం చేసిన జగన్ ఇప్పుడు అధికారం మదంతో ప్రజాధనాన్ని సుమారు 12 వేల కోట్లు రంగులు కోసం ఖర్చు చేశారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగదీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కి రంగులు పిచ్చి పరాకాష్టకు చేరిందని అధికారంలోకి మొదటి సంవత్సరంలో సచివాలయాల భవనాలు , పాఠశాల బిల్డింగులు, పంచాయతీ ఆఫీసులకు, రైతు భరోసా కేంద్రాలకు, విద్యుత్ స్తంభాలకు, ప్రభుత్వ కార్యాలయాలు, చివరకు చెత్త వాహనాలు, చెత్త కుండీలు వేటిని వదలకుండా జగన్ రెడ్డి బొమ్మలు, వైసీపీ రంగులు వేశారని, దీనిపై కోర్టుకు వెళ్లిన ప్రజావాజ్యాల ద్వారా హైకోర్టు, సుప్రీంకోర్టు, వాతలు వేసిన ఈ ప్రభుత్వానికి సిగ్గు రాలేదని వేసిన రంగులకు4000 ఖర్చులు చూపించారని అదే తొలగించడానికి మరో 4000 ఖర్చు చేశారని అన్నారు.ఇక బీసీ సర్టిఫికెట్లు, పాసుపుస్తకాలపై, సర్వే రాళ్లపై జగన్ బొమ్మల వేసుకోవడానికి కోట్లాది రూపాయల ఖర్చు చేశారని, ఇక స్కూల్ పిల్లలు బ్యాగులపైన , పుస్తకాలు పైన కూడా జగన్ రెడ్డి ఫోటోలు ముద్రించి విపరీతమైన ప్రచారం ప్రజల సొమ్ముతో చేసుకుంటున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. నవరత్నాలు పథకాలకు ప్రతి నెల కోట్లాది రూపాయలు పత్రికలకు ఇచ్చే అడ్వర్టైజ్మెంట్ లో కూడా జగన్ బొమ్మ తప్ప మంత్రులు గాని శాసన సభ్యులు గాని సంబంధిత అధికారులు గానీ వారి ఫోటోలు ఉండకూడదని మౌలిక ఆదేశాలు ఇస్తున్నారని, ఇటీవల డీజీపీ ఫోటోతో వెలసిన ఫ్లెక్సీలు సీఎంఓ ఆఫీస్ ద్వారా పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి తొలగించారని ఒక్క ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఫోటో మాత్రమే ఉండాలని ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఆదేశాలు



ఇచ్చారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిట్కో గృహాలకు గతంలో వేసిన రంగులు బదులుగా వైసిపి పార్టీ రంగులు మాదిరిగా బ్లూ వైట్ రంగులతో వెయ్యడం తప్ప అక్కడ గృహాలు పూర్తి చేయడం గాని మౌలిక వసతులు రోడ్లు కాలువలు మంచినీరు లైటింగ్ వంటి ఏర్పాటు చేయకుండా కేవలం రంగులు మాత్రమే వేసుకొని ఆనందిస్తున్నారని పేదలకు కేటాయించిన గృహాలు అందించకుండా వారి ఉసురు పగులుతుందని , జగన్ రెడ్డి రంగుల పిచ్చి పరాకాష్టకు చేరిందని వచ్చే ఎన్నికల్లో ఈ రంగులే వైసీపీకి చుక్కలు చూపిస్తారని అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సూరే సతీష్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు నడిపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైకాపా బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు పట్టభద్రులందరూ తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత కలిగిన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాడేరు శాసనసభ్యురాలు కే భాగ్యలక్ష్మి అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గోడ పత్రికను ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికై పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ వైకాపా బలపరిచిన సుధాకర్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆమె కోరారు.

## వైభవంగా శ్రీ నూకంబిక అమ్మవారి ఉత్సవ రాట ముహూర్తం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య, జాతర రాట మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది.ఆలయ మండపంలోఅర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా రాట ముహూర్తాన్ని నిర్వహించారు . వచ్చేనెల 20 తారీకు రాత్రి అమ్మవారి జాతర, 21వ తారీఖున కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని రాట ముహూర్తం జరిగింది. రాత ముహూర్తం కావడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, జాతరకు సంబంధించిన పనులన్నీ మొదలుపెడతామని ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ తెలియజేశారు

## దత్తత గ్రామాల్లో డైట్ విద్యార్థులు పర్యావరణ ప్లాస్టిక్ నివారణ పై అవగాహన సదస్సు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ దత్తత తీసుకున్న అక్కిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం సాంకేతిక పరిజ్ఞానం, ఆత్మరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. డైట్ విద్యార్థులు వివిధ రకమైన పోస్టర్స్ అలాగే ఆత్మ రక్షణ పై సాంకేతి పరిజ్ఞానంపై ప్లాస్టిక్ నివారణ శుభ్రత పై చార్టులుతయారుచేసి అవగాహన కల్పించారు. సుమారు 300 గృహాలకు వెళ్లి స్త్రీలపై జరుగుతున్న అత్యాచార్యులు అఘాయిత్యాలు వివరించారు అదేవిధంగా జాతీయస్థాయిలో ప్లాస్టిక్ ని వాడకూడదని ఇప్పటికీ చాలా గ్రామాల్లో పట్టణాలలో అలాగే పల్లెటూరులలో ప్లాస్టిక్ నిషేధించడం జరిగిందని దానివల్ల వివిధ రకమైన వ్యాధులు అనగా క్యాన్సర్ వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని సూచించారు .ప్రతి ఒక్కరూ తమ చేతుల్ని శుభ్రంగా కడుకోవాలని శానిటైజేషన్ చేసుకోవాలని మాస్క్ ధరించాలని సూచించారు. ఇంకా ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందుతుందని దాని యొక్క ప్రయోజనాలు ప్రతి ఒక్క స్త్రీ తెలుసుకోవాలని మరియు దాని సరైన మార్గంలో ఉపయోగించాలని బ్యాంకు ఎకౌంటు కి సాంకేతిక పరిజ్ఞానంతో ఆధార్ లింక్ చేయడం కొత్త కొత్త విషయాలు ఈ సాంకేతిక పరిజ్ఞానంతో తెలుసుకోవచ్చని ప్రపంచంలో ఎక్కడ ఏమి జరిగినా ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించవచ్చునని పల్లెటూర్లలో చిరు వ్యాపారాలు అంటే బుట్టలు అల్లడం , కొయ్య బొమ్మల తయారుచేయడం దీనికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేశారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మునగపాక మండలం నాగులపల్లిలో అనకాపల్లి రోటరీ క్లబ్ రోటరీ ఫౌండేషన్ గ్లోబల్ గ్రాంట్ ద్వారా కుట్టుపనిలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 44 మంది మహిళలకు కుట్టు మిషన్లు ,సర్టిఫికెట్లు శుక్రవారం పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోటరీ పూర్వపు గవర్నర్ ఎం రామారావుమాట్లాడుతూ వృత్తి విద్యా శిక్షణలో భాగంగా విశాఖపట్నంలో 261 మంది నిరుపేద మహిళలకు కుట్టు పనిలో మూడు నెలలు శిక్షణ ఇచ్చి మోటారు కుట్టుమిషన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్లతోపాటు బ్యాంకు రుణ సదుపాయం కల్పించి వారు వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. వీరికి అవుట్సోర్సింగ్ బిజినెస్ ద్వారా పది నుండి 15000 ఆదాయం పొందేవీలు ఉందన్నారు. ఈ సందర్భంగా జన శిక్షణ సంస్థాన్ బి శ్రీదేవిఉత్తమ శిక్షణకు ఆమె సేవలను ఆయన కొనియాడారు. జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ సిహెచ్ అప్పలనాయుడు మాట్లాడుతూ రోటరీ సంస్థతో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు.మూడు నెలలో ఉచితంగా విశాఖ డైరీ హాలును కుట్టు పనిలో శిక్షణ కు ఇచ్చినందుకు మల్ల బుజ్జి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థను ప్రతినిధులు సంస్థాన్ ప్రతినిధులు డిజే నాయుడు మనోహర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాలమ్మ తల్లి ఘటాల ఊరేగింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణం విజయరామరాజుపేటలో వెలిసిన శ్రీ దుర్గాలమ్మ పండగ సందర్భంగా ఘటాలు కు ప్రత్యేక పూజలు నిర్వహించి పురువీధుల్లో ఊరేగించారు. పేట ప్రజలు ఘటాలకు పసుపు కుంకాలు ఇచ్చిమొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చిడతలు,తప్పిడి గుళ్ళు, తదితర కళారూపాలతో ఘటాలను విజయరాజుపేట పరిసర ప్రాంతాలలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామ సత్యనారాయణ, కార్యదర్శి పలకా రాము, వైస్ చైర్మన్ బొబ్బిలి అప్పారావు, ట్రెజరర్ పిట్టబుద్దేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేతల మధ్య సమన్వయం లోపించినా కార్యకర్తలమంతా కలిసే ఉన్నాం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** నేతల మధ్య సమన్వయం లోపించినా కార్యకర్తలమంతా కలిసే ఉండాలని, అప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని తెదేపా మండల అధ్యక్షుడు కే పూర్ణచంద్రరావు అన్నారు. పార్టీ మండల సమావేశం గురువారం కొమ్మంగి పంచాయతీ ఉరిసింగి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీ టిక్కెట్లు ఆశించే నేతల మధ్య సమన్వయ లోపం ఉన్నప్పటికీ కార్యకర్తల మధ్య అటువంటి భేదాభిప్రాయాలు లేవని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేస్తున్నారని అన్నారు. వైకాపా వైఫల్యాలను ప్రజలకు చేరవేస్తూ తెదేపా బలోపేతానికి కార్యకర్తలంతా శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని నేతలు మధ్య సమన్వయం లోపంతో కార్యకర్తలంతా కొంత అసహనానికి గురవుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వ నియంత్రత్వ విధానాలకు రాష్ట్రంలో ప్రజలంతా విసుగెత్తి ఉన్నారని, ఇటువంటి తరుణంలో తెదేపా నేతలు టిక్కెట్ల కోసం కాకుండా సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, పార్టీ పరంగా అధిష్టానం ఎవరికి టిక్కెట్టు కేటాయించిన భేదాభిప్రాయాలు లేకుండా కార్యకర్తలతో అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లక్ష్మణ్, ఆనంద్ కాసిం వలి, అప్పారావు, మంగు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి గోడ పత్రిక ఆవిష్కరించిన వాసుపల్లి



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం ఉత్తరాంధ్ర దక్షిణ నియోజకవర్గం 35 వార్డ్ పరిధిలో శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా అమ్మవారి పోస్టర్ ఆవిష్కరణ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ & 35వార్డు కార్పొరేటర్ విల్లూరు భాస్కరరావు వారి చేతుల మీదుగా పోస్టర్ గోడపత్రిక ఆవిష్కరణ చేయించిన ఆలయ చైర్మన్ నాయని మల్లిబాబు & పాలకవర్గ సభ్యులు.

ఈ జాతర మహోత్సవమునకు విశాఖ నలు వైపుల నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి తాలూకా కృపకు ప్రతి ఒక్కరు కూడా పాత్రులు కాగలరని ప్రతి ఒక్కరిని కూడా మనస్ఫూర్తిగా దర్శనం కోసం భక్తులు రావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# తాడి గ్రామాన్ని తరలించాలి!




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం ఫార్మసిటీ ఆనుకొని ఉన్న తాడి గ్రామాన్ని తరలించాలని సిఐటియు ఆధ్వర్యంలో తాడి గ్రామంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 15 రోజుల్లో గ్రామాన్ని తరలిస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాన్ని తరలించే వరకు నిద్రపోనని ప్రకటించిన ఎమ్మెల్యే అదిప్ రాజు గ్రామాన్ని తరలించడానికి ఎందుకు చర్యలు చేపట్లేదని ప్రశ్నించారు .గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తాడి గ్రామంలో చేపట్టకపోవడానికి కారణం ఏమిటని ప్రజల నిలదీస్తారని భయపడిన ఎమ్మెల్యే ఈ గ్రామంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించకుండా ప్రజలకు ముఖం చాటేస్తున్నారని అన్నారు .గ్రామాన్ని తరలిస్తామని వాగ్దానం చేసి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా, కార్పొరేటర్ గా గెలిచి వైసిపి నేతలు గ్రామాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం అన్యాయం అన్నారు .గ్రామంలో ప్రజలు మంచినీటిని కొనుక్కొని తాగుతున్నారని మంచి గాలికి నోచుకోవడం లేదని చర్మవ్యాధులు, కిడ్నీ, ఊపిరితిత్తులు వంటి జబ్బులతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల చర్యల వలన కాలుష్య కోరల్లో ప్రజల అల్లాడుతున్నారని అన్నారు .గ్రీన్ బెల్ట్ బఫర్ జోన్ నిబంధనల ఉల్లంఘించి భూములను అమ్ముకున్న వైసీపీ పార్టీ కి చెందిన రాంకీ కంపెనీకి అధికార పార్టీ నేతలు అండగా నిలుస్తున్నారని దీని కారణంగా కాలుష్యం విపరీతంగా పెరిగిందని గ్రామాన్ని తరలించడానికి జీవో ఇవ్వని ప్రభుత్వం రాంకీకి ల్యాండ్ ఫీల్డ్ కి 50 ఎకరాలు కేటాయిస్తూ జీవో ఇవ్వడం విచారకరమన్నారు. దీనివలన రాంకీ తన ల్యాండ్ ఫిల్లింగ్ విస్తరించుకుంటుందని దీని కారణంగా తాడి గ్రామంలో మరింత కాలుష్యం పెరిగిందని ప్రజలు గ్రామాన్ని విడిచి పోయేలా పొగ పెడుతున్నారని అన్నారు .వెంటనే గ్రామాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం ఎదుర్కోక తప్పదని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి అప్పారావు, కే మాధవరావు, ఎన్ లక్ష్మి, కే త్రినాథ్, బి రమణ, జి సోమేశు, కే రామలక్ష్మి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 13 న ఇపియస్ పెన్షనర్ల సమస్యలపై పియఫ్ ఆఫీసు వద్ద ధర్నాలో పాల్గొనండి!

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెన్షనర్లజీవితాలుతో ఆడుకొంటుందని మల్కాపురం జోన్ పెన్షనర్ల సంఘం నాయుకులు కె.నూకరాజు మండిపడ్డారు. శుక్రవారం వెంకన్నపాలెం సిఐటియు ఆఫీసులో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ అతితక్కువ పెన్షన్ తో,కుటుంబాలు పోషించలేక అప్పులు పాలౌతున్నామన్నారు.

రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో,జీవన పరిస్థితి దుర్భరంగా తయారయ్యింది.బిజెపి 2014 ఎన్నకలముందు వాగ్దానం చేసి తొమ్మిదేళ్ళు గడిచింది. నేటికి కనీస పెన్షన్ డి ఎ సమస్య పరిష్కరించలేదు .కనీసపెన్షన్ పెంచమని వత్తిడి చేస్తే కమిటీల మీద కమిటీలు వేయడం,హైయర్ పెన్షన్ అంటే మరలా,మరలా కోర్టు లకు వెళ్ళి అడ్డుకొంటూ,తమ పెన్షనర్ల వ్యతిరేక దుర్మార్గ వైఖరిని అమలు చేస్తోంది. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా అధిక పెన్షన్ పొందుతున్న కొద్ది మందికి, దానిని ఆపుచేసి, తిరిగి కట్ చేయటానికి పూనుకొంటుంది.2014 సంవత్సరంలో వారి తరపున ఇప్పటికే చాలా సంఘాలు సుప్రీంకోర్టు ను ఆశ్రయించాయి. ఆతరువాత రిటైరైన లేక సర్వీసు లో ఉన్నవారికి కూడా అనుకూలంగా చర్యలు తీసుకోకుండా మరల కోర్టుల వెంట తిప్పే విధముగా ఇపియఫ్ ఓ చర్యలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో న్యాయ పోరాటం చేస్తూనే కేంద్రప్రభుత్వం,ఇపియఫ్ఓ పెన్షనర్ల వ్యతిరేక వైఖరికి నిరసన గా ఎపిఆర్పిఎ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పియఫ్ ఆఫీసు వద్ద 13న జరిగే ధర్నాలో పెన్షనర్లు పాల్గొనాలని సంఘం నాయుకు తమ్మారావు కోరారు.

కనీసపెన్షన్ 9,000 రూపాయలుచేయాలి.

పెన్షన్ కి డిఎ అనుసంధానం చేయాలి.

అందరికీ హైయర్ పెన్షన్ అమలు చేయాలి.

భార్య, భర్తలకు మెడికల్ సదుపాయం కల్పించాలి అనిడిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించిన కేంద్ర బడ్జెట్ !



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పేద ప్రజలకు ఉపాధి హామీ కూలీలకి కేంద్ర బడ్జెట్లో ఉపాధి పథకానికి గాను భారీగా కోత విధించారని దీనివల్ల భవిష్యత్తులో వ్యవసాయ కూలీలకు, ఉపాధి కూలీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బొత్స మోహన్ రావు, గరుగుబిల్లి సూరయ్య అన్నారు, సీపీఐ పార్టీ ఆఫీసు లో జరిగే మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో గౌరవనీయులైన ఫైనాన్స్ మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి సంబంధించి 89 వేలు కోట్ల నుండి 30 వేల కోట్లు తగ్గించడం జరిగింది, ఏ ఉద్దేశంతో అయితే పోరాడి సాధించుకున్న చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రమేపి నీర్వీర్యం చేయడం గత ఎనిమిది సంవత్సరాలుగా చూస్తున్నామన్నారు,, బడ్జెట్ సమావేశాల్లో గ్రామీణ అభివృద్ధి, దేశ స్వావలంబన గూర్చి పెద్ద పెద్ద పదాలు వాడినప్పటికీ, గ్రామీణ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచేది ఉపాధి హామీ పథకం వల్లనే అయింది, కరోనా కాలంలో ఇది కనిపించింది,ఇలాంటి చేదోడువాదోడుగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు, దీనివల్ల భవిష్యత్తులో ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరిగే పరిస్థితి కనిపిస్తుందని,వ్యవసాయకార్మికులు వలసలు అనారోగ్యాలు మళ్ళీ మొదలై పాతరోజులు వచ్చే పరిస్థితిలు వస్తాయి,, ఇలాంటి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలుగాను సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు రోజుకి 600 రూపాయలు వేతనం కల్పించాలని అలాగే పనిచేసే చోట మంచినీరు,మజ్జిగ.టెంటల్ ద్వారా నీడ.ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్టులు కూడా కల్పించాలని అలాగే నేటికీ గత సంవత్సరం కాలంగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని అలాగే ఉపాధి హామీ బిల్లు కూడా పనిచేసిన కూలీలకు గాను ప్రతి పది రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని అలాగే రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలని ఈ సందర్భంగా కోరుతున్నాం ఇలాంటి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే 80 వేల రూపాయలు విడుదల చేసి ఉపాధి కూలీలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు,ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి పువ్వుల ప్రసాద్, జిల్లా నాయకులు తాడంగి రంగారావు తదితరులు పాల్గొన్నారు,

# వివాహం చేసుకున్న వారికి కల్యాణ మస్తు , షాది తోఫా

## జిల్లాలో 145 జంటలకు 98.45 లక్షల రూపాయల జమ



**విజయనగరం:** వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి మొదటి విడతగా జిల్లాలో 145 జంటల ఖాతాల్లో రూ. 98.45 లక్షల రూపాయలను జమ చేశారు.

గతేడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 మధ్య వివాహాలు చేసుకుని అర్హత ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. అలాగే ఈ పథకం కింద వివాహం చేసుకుంటే రూ.లక్ష, అదే కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ.లక్షా 20 వేలు, దివ్యాంగులకు అయితే ఈ పథకం కింద రూ.1.5 లక్షలు ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందిస్తోంది. గతేడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 మధ్య వివాహాలు చేసుకుని, అర్హత ఉన్న వివిధ వర్గాలకు చెందిన యువతులకు ఆర్థిక సాయాన్ని అందిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు వైఎస్సార్ కళ్యాణమస్తు.. ముస్లింలకు షాదీ తోఫా పేరుతో పథకం వర్తిస్తుంది.

భర్త చనిపోయిన సందర్భంలో వితంతువుకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఆడపిల్లకు మొదటి పెళ్లికి మాత్రమే నగదు ప్రోత్సాహం అందుతుంది. పెళ్లి అయిన 60 రోజుల్లోపు http://gsws-nbm.ap.gov.in ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం అధికారులు దరఖాస్తులను పరిశీలించి.. క్షేత్రస్థాయిలోనూ విచారించి అర్హుల జాబితాను ప్రకటిస్తారు. అలాగే, రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకానికి అర్హులైన వారు అవసరమైన ధ్రువపత్రాలతో పాటూ ఇతర వివరాలను గ్రామ, వార్డు సచివాలయాలకు తీసుకెళితే.. అక్కడ డిజిటల్ అసిస్టెంట్(డీఏ)/వార్డు వెల్ఫేర్, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ (డబ్ల్యూడీపీఎస్)లు దరఖాస్తు ప్రక్రియను చేస్తారు. వరుడుకి 21 ఏళ్లు, వధువుకు 18 ఏళ్ల వయస్సు నిండిన వధూవరులు కచ్చితంగా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధన ఉంది. బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను ప్రభుత్వం తీసుకొచ్చింది.

ఈ పథకానికి మూడెకరాల్లోపు మాగాణి, పదెకరాల మెట్ట, మాగాణి మెట్ట కలిపి 10 ఎకరాలున్న వారు మాత్రమే అర్హులు. పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.10 వేలు నెలసరి ఆదాయం కలిగిన వారికి మాత్రమే పథకం వర్తిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ పెన్షనర్ల కుటుంబాలకు వర్తించదు. ప్రభుత్వం పారిశుధ్య కార్మిక కుటుంబాలకు మినహాయింపు ఇచ్చింది. ఎవరికైనా సొంతంగా నాలుగు చక్రాల వాహనం ఉంటే అనర్హులు..ట్యాక్సీలు, ఆటోలు, ట్రాక్టర్లున్న వారికి మినహాయింపు ఇచ్చారు. అంతేకాదు విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్ల లోపు ఉండాలనే నిబంధన కూడా ఉంది. ఆదాయ పన్ను చెల్లించేవారు కూడా అనర్హులు.. పట్టణ ప్రాంతాల్లో వెయ్యి చదరపు అడుగులకు మించిన నిర్మాణ ఆస్తి ఉండరాదని ప్రభుత్వం నిబంధనలను విధించింది.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి , జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రత్నం, జిల్లా పంచాయతి అధికారి నిర్మలా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2023 పోటీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ సీఎం కప్ 2023 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ హీరో సుమన్ , అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ విశాఖలో ఇంటర్నేషనల్ కరాటే పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడలకు పెట్టింది పేరు విశాఖపట్నం అని ఆయన కొనియాడారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. . రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చి క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలో అంతర్జాతీయ స్థాయిలో కరాటే పోటీలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు మీద జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే ఈ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా ప్రపంచంలో పేరు ప్రఖ్యాతలుగాంచిన సినీ ప్రముఖులు సుమన్ విచ్చేయడం ఆయనకు క్రీడలపై ఉండే ఆసక్తిని ప్రేమను తెలియజేస్తుందన్నారు. కరాటే వంటి క్రీడలను నేర్చుకోవడం ద్వారా ముఖ్యంగా ఆడపిల్లలు నేటి సమాజంలో ఎదుర్కొంటున్న వివక్షతను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని అన్నారు. ఇటువంటి క్రీడల ద్వారా మానసికంగాను శారీరకంగాను ఉత్సాహంగా ఉంటూ చదువుల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతారన్నారు. దేశస్థాయిలో క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారికే కాకుండా వారి కుటుంబానికి వారి ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావచ్చని అన్నారు.అంతర్జాతీయ ఖ్యాతి పొందిన మన విశాఖ నగరం లో ఇటువంటి మరిన్ని క్రీడలు జరగాలన్నారు. ఈ సందర్భంగా ఈ క్రీడల్లో పాల్గొనటం వచ్చిన దేశ విదేశీ ఆటగాళ్లకు తన యొక్క శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# అభయం ఆటో ప్రయాణంతో మహిళలకు భద్రత



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** అభయం ఆటో ప్రయాణంతో మహిళలకు భద్రత లభిస్తుంది. కాబట్టి అభయం. ఆటోలలో ప్రయాణించాలని తెలియజేయడమైనది. మహిళల భద్రత కొరకు ఆటోలలో అభయం పరికరాన్ని నవంబర్ 20,2020 వ సంవత్సరం నుండి ప్రారంభించి నేటి వరకు విశాఖ జిల్లాలో 14,000 కు పైగా ఆటోలలో అభయం ఐఓటి పరికరాన్ని అమర్చడం జరిగింది. ప్రయాణ సమయంలో మహిళలకు ఏదైనా ఆపద సంభవిస్తే ఆటోలోని అభయం పరికరం పై ఉన్న ఎరుపు రంగు బటన్ ను నొక్కితే వెంటనే పోలీస్ కమాండెంట్ కంట్రోల్ రూముకు సమాచారం అందుతుంది.

సంబంధిత పోలీసు అధికారులు వెంటనే స్పందించి బాధితురాలిని రక్షించడం జరుగుతుంది. అంతేకాకుండా బటన్ నొక్కిన తర్వాత కేవలం రెండు కిలోమీటర్ల లోగా వాహనం నిలిచిపోతుంది. దీని ద్వారా బాధితురాలని రక్షించడం సులభం అవుతుంది. అంతేకాకుండా అభయం యాప్ ని స్మార్ట్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుంటే కుటుంబ సభ్యులకు ప్రయాణం యొక్క రూటుని షేర్ చేయవచ్చు మరియు స్మార్ట్ ఫోన్లో ఉన్న ప్యానిక్ బటన్ నొక్కితే పోలీస్ కమాండెంట్ కంట్రోల్ రూమ్ తో పాటుగా సమాచారం కుటుంబ సభ్యులు మొబైలుకు మెసేజ్ రూపంలో చేరుతుంది. మహిళలు భద్రత కు ఇన్ని ప్రయోజనాలు కల్పించడం జరిగింది. ఈ అభయం ఐ ఓ టి పరికరం ఉన్న ఆటోలలో మాత్రమే సురక్షితం కనుక అందరూ మరి ముఖ్యంగా మహిళలు ఈ అభయం పరికరం బిగించిన ఆటోలలో ప్రయాణించాలని కోరడమైనది.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488